## ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్‌కు శబరి రోడ్డు ప్రజలు గౌరవ సన్మానం





**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** వరదల కాలంలో కష్టాల సమయంలో తమ ఎంతగానో ఆదుకొని ధైర్యం నింపిన ఆదర్శవంతుడు ఆపద్బాంధవుడు ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ మా పాలిట పెన్నిధి అంటూ చింతూరు శబరి ఒడ్డు ప్రజానీకం జమాల్ ఖాన్ను ఆహ్వానించి తన కుమారుడు ఇమ్రాన్ ఖాన్ కు గౌరవ సన్మానాన్ని నిర్వహించారు. అదేవిధంగా వరదల సమయంలో రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ ఎటువంటి ప్రాణహాని జరగకుండా కంటికి రెప్పలా కాపాడుతూ విధి నిర్వహణ లో భాగంగా సేవలందించిన చింతూరు సిఐ తెల్లం దుర్గాప్రసాద్, ఎస్సై శ్రీనివాస్ కుమార్, గోపాల్ ను కూడా ప్రజలు శాలువాలను కప్పి సన్మానించి అభిమానాన్ని చాటుకున్నారు. శబరి ఒడ్డుకు ముఖ్యంగా వరద సమయంలో దిక్కుతోచని పరిస్థితిలో నిర్వాసితులు ఆందోళన చెందుతున్న వేళ నేనున్నానంటూ జమాల్ ఖాన్ తన సొంత ట్రాక్టర్లను సామాన్లు తరలించేందుకు రాత్రింబవళ్లు సేవలందించారని, ఆకలి బాధలు తీర్చే ప్రయత్నంలో భాగంగా స్వయంగా తానే ఇంటి వద్ద వంట చేసి వాహనాల్లో తరలించి తన చేతులతో వడ్డించటం జరిగిందని ఇది ఎన్నటికీ మరిచి పోమని ఆయన రుణాను బంధం ఆజన్మాంతం గుర్తు పెట్టుకుంటామని గత 2022 వరదల సమయంలో కూడా ఎవ్వరూ చేయని సహాయం చేశారని నిత్యవసరాలు ప్లాస్టిక్ బరకాలు అందించారని శబరి వారధి పై చిమ్మ చీకట్లను తొలగించి వెలుగును నింపిన ఒకే ఒక్కడు జమాల్ ఖాన్ అని కొనియాడారు. శబరిఒడ్డు ప్రజలు జమాల్ ఖాన్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జికేసి ట్రస్ట్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల సేవల పట్ల ప్రజల్లో విశ్వాసం పెంచాలి

- ప్రభుత్వాసుపత్రుల మౌలిక సదుపాయాలు మానవ వనరుల అభివృద్ధికి చర్యలు చేపడతాం
- ప్రజల విశ్వాసం పెంచేలా వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలి
- రోటరీక్లబ్ అధ్వర్యంలో స్ట్రేచర్ లు, వీల్ చైర్స్ వితరణ అభినందనీయం
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులలో అందచేసే వైద్య సేవలు పట్ల విశ్వాసం పెంచే ప్రాథమిక బాధ్యత మనపై ఉందని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.శనివారం రాజమహేంద్రవరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమీక్ష సమావేశంలో పాల్గొని అనంతరం జిల్లా ప్రభుత్వ బోధన ఆసుపత్రికి మంత్రి స్థానిక ప్రజా ప్రతినిధులతో జిల్లా మంత్రితో కలిసి సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల లో అందజేసే వైద్య సేవలో మెరుగైన చికిత్స విధానాలు,మౌలిక సదుపాయాల కల్పన పరిస్థితులలో మార్పులు తిధులు రావడానికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు..వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైన వృత్తి అని, వైద్య సేవలు అందించేవారు పరిమితులకు లోబడి పని చేయాల్సి ఉంటుం దన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగే లోటుబాటులను అధిగమించేందుకు మార్పు తీసుకురావడంలో వైద్యులు దెబ్బతో కలిసి పనిచేయాలన్నారు.సమస్యల ను తెలుసుకుని వాడి పరిష్కా రం దిశగా మన బాధ్యతలను మనం నిర్వర్తించాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల కాలంలో మూడు శిశుభరణాలు సంభవించడం ఎంతో బాధను కలిగించిందన్నారు. మన నిర్లక్ష్యం వల్ల పక్క ప్రాణం కూడా పోవడానికి కారణం కారాదని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు వచ్చే రోగుల పట్ల చిరునవ్వుతో పలకరించి వైద్య సేవలు అందించడం ద్వారా వారిలో నిబ్బరాన్ని మనోధైర్యాన్ని కల్పించ గలుగుతామని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య విధానం కోసం 30 పాయింట్ ఫార్ములా ప్రకారం వైద్య సేవలు అందించేందుకు నిర్దేశ కార్యాచరణ ప్రయాణికులను రూపొందించడం జరిగిందన్నారు. అందుకని భవిష్యత్తులో ఆయా పనులను చేపట్టడం జరిగిందని మంత్రి హామీ ఇచ్చారు. తొలుత



రోటరీ క్లబ్ రాజమండ్రి – రోటరీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ ఆసుపత్రికి అందచేసిన 10 త్రి సీటర్ ఎయిర్పోర్ట్ వీల్ చైర్స్, 6 ఎస్ఎస్ వీల్ చైర్స్, 6 స్ట్రెచ్చర్స్ లని ఆసుపత్రికి అందజేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. రోటరీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పట్టపగలు వెంకటరావు ను మంత్రి అభినందించడం జరిగింది. వైద్య సేవలు పట్ల రోగులు సంతృప్తి వ్యక్తం చేసినా, అయిన కొన్ని లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు.304 మంది వైద్యులు, సిబ్బంది అవసరం కాగా 180 మంది మాత్రమే ఉన్నారని, మౌలిక వసతులు కల్పించడం కోసం ప్రత్యేక దృష్టి పెట్టి దశల వారీగా కల్పించడం జరుగుతుందని అన్నారు. గత ఐదేళ్ళ కాలంలో రాష్ట్రంలో వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల నేడు ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. రాజకీయ విమర్శలు తమ వైఖరీ కాదని మంత్రి స్పష్టం చేశారు. నర్సింగ్, ఇతర అనుబంధ ఆసుపత్రుల నుంచి స్పెషలిస్ట్ వైద్యులను తీసుకుని రావడం ద్వారా ప్రతి వారంలో నిర్ణీత సమయాల్లో ఆయా వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రజలకి అందుతున్న వైద్య సేవలు పై సమాచారం తెలుసుకునేందుకు, విద్యార్థులను, స్వచ్ఛంధ సంస్థలు ఆధ్వర్యంలో ఫీడ్ బ్యాక్ తీసుకుని వాటిని పరిష్కారం చేయాలన్నారు. జిల్లా మంత్రి రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, ఆసుపత్రి నిర్వహణ వ్యవస్థపై, ఇక్కడ వైద్య సేవలు అందించే క్రమంలో. రోగులకు ఎదురవుతున్న సమస్యలు మంత్రి దృష్టికి రావడం జరిగిందన్నారు. వాటిని తిరిగి జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.బయటి వ్యక్తులు ద్వారా రోగులు దోపిడీకి





గురవుతున్నరని,ఈ సమస్య పరిష్కారం కోసం అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు.ఆయా సదుపాయాలు కల్పించిన తదుపరి ప్రజలకి ఏవిధంగా ఇబ్బందులూ లేకుండా చూస్తామన్న హామీ ఇవ్వాలని కోరారు. శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మార్చురీ గదిలో ఫ్రీజర్స్ ప్రవేటు వ్యక్తులు ఏర్పాటు చేసి, అధిక మొత్తంలో డబ్బు లు వసూలు చేసి, రోగులను దోచు కుంటున్నారని, వాటిని నియంత్రించాలన్నారు.

ప్రతి వారం 4 నుంచి 5 గంటలు ఆసుపత్రిలో ఉండి ప్రజలకి అందుతున్న ఆరోగ్య సేవలపై పరిశీలించడం ద్వారా మరింత మెరుగైన చికిత్స విధానాలు అందించడం పై దృష్టి పెట్టామని తెలియ చేశారు. ఈ సమావేశం లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా ఎమ్ లక్ష్మీ సూర్యప్రభ ఆసుపత్రికి సంబంధించిన వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందచేశారు. ఏపీఎమ్ఎస్ఐడిసి డివిజనల్ ఇంజనీర్ కృష్ణా రావు వైద్య కళాశాల భవనాలు నిర్మాణం,మౌలిక సదుపాయాలు కల్పించడం, పురోగతి, వచ్చే విద్యా సంవత్సరానికి చేపట్టనున్న పనుల వివరాలను తెలియ చేశారు. అనంతరం మంత్రి వర్యులు వైద్య కళాశాలను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, డా. కామినేని శ్రీనివాస్,ఆసుపత్రి సూపరింటెన్డెంట్ డా ఎమ్ లక్ష్మీ సూర్యప్రభ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా బి. సౌభాగ్య లక్ష్మి,ఇతర వైద్యాధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాకు అమలాపురం యువకుడు ఎంపిక..



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురానికి చెందిన చిరు వ్యాపారి శ్యామ్ యొక్క కుమారుడు, మధు కృష్ణ చంద్రబాబు, (24) సినీ నటుడు సోను సూద్ పది లక్షల రూపాయల సాయం అందించడం వలన లుదియాన (పంజాబ్)లోని సిటీ యూనివర్సిటీలో నాలుగు సంవత్సరాలు బ్యాచిలర్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీలో డిగ్రీ డిస్టింక్షన్ లో ఉత్తీర్ణుడై అదే యూనివర్సిటీ వారిచే జె వన్ వీసాపై హాస్పిటాలిటీ స్టూడెంట్ ఎక్స్చేంజ్ విజిటర్గా 12 నెలల పాటూ యు ఎస్ ఎ అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఇంటెన్షిప్ అక్కడి సంస్కృతినీ స్టడీ చేయడానికి అక్టోబర్ 2024 లో పాయణమౌతున్నాడు. నరసాపురం వై ఎన్ కాలేజీలో ఇంటర్ పూర్తి చేసిన చంద్రబాబు సోనూ సూద్ తల్లి పేరును ఉన్న సరోజ్ సూద్ ఫౌండేషన్ స్కాలర్షిప్ కు హోటల్ మేనేజ్మెంట్ డిగ్రీ కోసం అభ్యర్థించాడు తెలుగువారి పట్ల మక్కువ ఉన్న సోనూసూద్ వెంటనే చంద్రబాబు పేరున 10 లక్షల రూపాయలను సిటి యూనివర్సిటీ కు జమ చేశారు తన మిత్రుడైన 18 ఏళ్ల మండేలా నాగేంద్ర తో కూడా అదే స్కాలర్షిప్ కు చంద్రబాబు అప్లై చేయించగా ఇద్దరికి సాంక్షన్ అయ్యింది. కరోనా సమయంలో లుధినాకు పంజాబ్ రైతుల నిరవధిక బంద్ వలన రైళ్లు విమానాలు లేకపోవడం వలన ఎమ్ ఎల్ సి కుడిపూడి సూర్యనారాయణ సూచన మేరకు సామాజిక కార్యకర్త మరియు కెరీర్ కోచ్ బాబి గాబ్రియేల్ ఇండిగో విమాన సంస్థను సంప్రదించి పంజాబ్ రోటరీ క్లబ్ కార్యదర్శి పంకజ్ శర్మ ని సంప్రదించి చిరంజీవులు ఇరువురిని అమృత్ సర్ విమానాశ్రయానికి చేర్చగా రోటీరియన్ పంకజ్ శర్మ తన కారులో స్వర్ణ దేవాలయం చూపించిన పిమ్మట142 కిలోమీటర్లు ప్రయాణించి చిన్నారులిరువురినీ సి టి యూనివర్సిటీకి చేర్చారు ఇరువురు శ్రద్ధగా చదివి మొదటి సిమిస్టర్ లో ఫస్ట్ మార్కులు సాధించినందుకు తెలుగు వారైన సోను సూద్ సతీమణి( సోనాలి సూద్) ఇద్దరినీ ప్రత్యేకంగా అభినందించారు ఎమ్ ఎల్ సి కుడిపూడి సూర్యనారాయణ సిఫారసు మేరకు భీమవరం పట్టణానికి చెందిన ఇనుము వ్యాపారి గంటా శ్రీనివాస్ కృష్ణ బలిజ చంద్రబాబు యు ఎస్ ఎ ప్రయాణానికి 30 వేల రూపాయలు విరాళంగా అందజేశారు చంద్రబాబును చదివించిన సి టి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ టూరిజం(సో మాట్) డీన్ అయిన ప్రొఫెసర్ డాక్టర్ అషిష్ రైనా ని ఎమ్ ఎల్ సి కుదిపూడి సూర్యనారాయణ అభినందించినప్పుడు రైనా తెలుగు యువత ఎవరైనా ఏ చోటనైన హోటల్ మేనేజ్మెంట్ లో డిగ్రీ/డిప్లమో చేసి 30 సంవత్సరాలు లోపు వారైతే తమ యూనివర్సిటీ జె వన్ వీసా పోర్జెక్ట్ మీద భాధ్యతగా యు ఎస్ ఎ ఇదే పద్ధతిలో పంపిస్తాం అని చెప్పారు కాబట్టి తెలుగు వారు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని ఫోను లో బాబి గాబ్రియల్ ను 7013210153 ఈ నెంబర్ కి కాల్ చేసి సంప్రదించాలి అని ఎమ్ ఎల్ సి కుడిపూడి కోరారు

# సబ్ కా మాలిక్ ఏక్ హై..!

- ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్
- అన్నదానం నిమిత్తం బియ్యం వితరణ



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని గుండాల గ్రామంలో రెండు వేరు వేరు వీధుల్లో ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవాలలో ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా.జమాల్ ఖాన్ అన్నదాన కార్యక్రమ నిమిత్తం జమాల్ ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్వింటా బియ్యాన్ని ట్రస్ట్ సభ్యుల ద్వారా ఉత్సవ కమిటీ వారికి



అందజేశారు. సబ్కా మాలిక్ ఏక్ హై, అందరి దైవం ఒకటే, అందరూ సుఖశాంతులతో ఉండాలని, శాంతిభద్రతలను కాపాడుకోవాలని, సోదర భావాన్ని పెంపొందించుకోవాలని, అందరి సంతోషమే తన సంతోషమని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని శాంతియుత వాతావరణంలో జరిపించాలని జమాల్ ఖాన్ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సభ్యులు రాచూరి చంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ ఎటపాక బీసీ సెల్ అధ్యక్షులు ముత్యం సురేష్ గౌడ్, రమేష్ ఉత్సవ కమిటీ సభ్యులు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చింతూరు దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** చింతూరుకి చెందిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా:జమాల్ ఖాన్ కి చింతూరు దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అయన చేస్తున్న నిస్వార్థమైన సేవలను స్లాఘిస్తూ డాక్టర్ గారికి ఒక పచ్చని మొక్కని బహుకరించి దుస్సాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం ఆ సంఘం ప్రధాన కార్యదర్శి లాడే శ్రీనివాసరావు మాట్లాడుతూ జమాల్ ఖాన్ ఆపదలో ఆదుకునే ఆపాద్బాంధవుడు అవతారం ఎత్తి నేనున్నాను అంటూ అందరికంటే ముందుగా ఆదుకొనే మనసున్న మంచి మనిషి అని,మొన్నటి వరదల్లో అయన చేసిన సేవలు అమోఘమని, మన నాలుగు మండలాలు లోనే కాకుండా విజయవాడ నగరంలో బుడమేరు కాలువ వలన వచ్చిన కనివిని ఎరగని వరదలతో అతలాకుతలం అయినా సింగ్ నగర్ కాలనీ వాసులకు దాదాపు 500 వందల మందికి నిత్యావసరాలు అందించిన తీరు చుస్తే అందరిని ఆశ్చర్యపరుస్తూ ఆయన యొక్క నిస్వార్ధ సేవలను రాష్ట్రం అంతటా కొనియాడుతున్నారు. డాక్టర్ జమాల్ ఖాన్ మాట్లాడుతూ నేను ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేస్తున్నాని,నేను బ్రతికి ఉన్నంత కాలం పేద ప్రజలకు సేవ చేస్తూనే ఉంటానని,మీకు ఎప్పుడు ఏ సహాయం అయినా కావలసి వస్తే నాకు తెలియజేస్తే అర్ధరాత్రి అపరాత్రి అనే భేదం లేకుండా, కుల మత బేధాలు లేకుండా సహాయం చేస్తానని, మీరందరూ అధైర్యం పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతూరు దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు పట్రా రమేష్,ఉపాధ్యక్షులు ఇంటి కుమార్, పట్రా వెంకటేశ్వర్లు, మెల్లం నాగేంద్ర, ఆనంద్ కుమార్, గొంది నాగేశ్వరరావు,నక్కా విజయరత్నం,గొంది శ్రీనివాస్, పప్పుల రాము, పసుపులేటి సూరి, ముత్యాలు,శెట్టి రాంబాబు, నక్క రజని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వందమంది నిరుపేదలకు అన్నదానం-దుప్పట్లు పంపిణీ

**గుడ్లవల్లేరు (కృష్ణా) : విశ్వం వాయిస్ న్యూస్:** గుడ్లవల్లేరులో వందమంది నిరుపేదలకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్థానిక లయన్స్ సేవా భవనం వద్ద విసినిగిరి రామస్వామి, ముత్యాలమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు బంగార్రాజు, మల్లీశ్వరి దంపతులు 100 మంది నిరుపేదలకు అన్నదానము, దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పెరుమాళ్ళు, వైపిసి ప్రసాద్, ఎస్.పరంధామయ్య, జంగం మోహనరావు, బి.శివప్రసాద్, వి.వి సుబ్బారావు, గుమ్మడి రామకృష్ణ, వి.రవీంద్ర, దాతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# గోదావరి జలాలు కలుషితం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- రాజమండ్రి పరిసర ప్రాంత ప్రజలు వినాయక చవితి సందర్భంగా మట్టి విగ్రహాలు వినియోగించడం శుభపరిణామం
- 2027 పుష్కరాలు నాటికి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి
- గోదావరి పరిరక్షణ సమితి చైర్మన్ డాక్టర్ టి.కె విశ్వేశ్వర రెడ్డి పిలుపు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రిలో గోదావరి జలాలు కలుషితం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గోదావరి పరిరక్షణ సమితి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టి.కె.విశ్వేశ్వరరెడ్డి పిలుపు ఇచ్చారు. శనివారం పుష్కర ఘాట్‌లో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయక ప్రతిమలనే గోదావరిలో నిమజ్జనం చేయాలన్నారు. నమోగోదావరి పనులు వేగవంతం చేయకపోతే పుష్కరాలకు వచ్చే యాత్రికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. గోదావరి జలాలు కలుషితం చేయకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాతేరు దాటిన తరువాత గోదావరి నదిలో సెప్టిక్ ట్యాంకర్ల ద్వారా మలమూత్ర విసర్జాలను కలిపే ప్రక్రియకు స్వస్తి చెప్పాలని విజ్ఞప్తి చేశారు.రాజమండ్రి నగరపాలక సంస్థ ఎన్నికల నిర్వహణకు



సంబంధించి న్యాయస్దానంలో ఉన్న సాంకేతిక పరమమైన అవరోదాలన్నీ తొలగించే కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికపై చేపట్టాలన్నారు. ఇప్పటి నుంచి కృషి చేస్తే కనీసం సంవత్సరం పైగా సమయం పడుతుందన్నారు. అపుడు మేయర్ ఎవరనేది తెలుస్తుందని అన్నారు. ఇప్పటి నుంచే మేయను నేనంటే నేను అని ప్రచారం చేసుకోవడం వలన ప్రజలకు ఓరిగేది ఏమీ లేదన్నారు. వరద సాయానికి సం బంధించి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఎంతవరకూ విడుదలయ్యాయి అనే అంశంపై పాలకులు దృష్టి సారించాలన్నారు. జెసిబి మీద గంటలు, రోజుల తరబడి తిరిగితే ఉపయోగం ఏముంటుందని విమర్శించారు. జెసిబి డ్రైవర్ కూడా 365 రోజులు జెసిబి లోనే ఉంటారని చమత్కరించారు. చాంబర్ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పట్నాయక్, ఎస్.వి. రెడ్డి, భద్రరావు తదితరులు పాల్గొన్నారు.




# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY





SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 9 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 15 సెప్టెంబర్ 2024 పేజీలు : 12 వెల :

# టార్గెట్ జగన్

## బాబు నయా గేమ్ ఏంటి...?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

టార్గెట్ జగన్.. ఇదీ.. ఇప్పుడు ఏపీలో జరుగుతున్న రాజకీయం. ఒక్కమాటలో చెప్పాలంటే.. మా కోడలు ఊరు నుంచి రాలేదు.. వచ్చుంటే పిల్లి పాలు తాగిపోయేది కాదు అని వెనకటికి ఒక అత్తగారు యాగీ చేసినట్టుగా ఏపీలో రాజకీయాలు సాగుతున్నాయని అంటున్నారు పరిశీలకులు. చంద్రబాబు ఎక్కడ మైకు పుచ్చుకున్నా.. జగన్‌ను సెంట్రిక్‌గానే రాజకీయాలు చేస్తున్నారు. జగన్‌నే ఏకేస్తున్నారు. కారణాలు ఏవైనా.. సమస్యలు ఏవైనా దానికి మూల కారణం జగనేనని అంటున్నారు. విజయవాడలో వరదలు రావడానికి.. జగన్ పాలనే కారణమని చంద్రబాబు ఇప్పటికీ చెబుతున్నారు. బుడమేరు గండ్లు పూడ్చలేదని.. ఐదేళ్ల పాలనలో నిద్ర పోయారని అన్నారు. ఇక, ఏలేరు రిజర్వాయర్ కు భారీ నీరు వచ్చి గ్రామాలు మునిగిపోతే కూడా.. జగనే కారణమన్నారు. ఇక, కృష్ణానదిలో నాలుగు భారీ పడవలు కొట్టుకు వచ్చిన ఘటన వెనుక కూడా వైసీపీ నేతలు ఉన్నారని చంద్రబాబు ఆరోపించారు. దీనిపై కేసులు కూడా నమోదయ్యాయి. ప్రస్తుతం విచారణ కూడా సాగుతోంది. రాష్ట్రంలో ఎప్పుడు ఏం జరిగినా.. అంతా జగన్ నామస్మరణే చేస్తున్నారు. ఇక, జగన్ ఎక్కడైనా మైకు పుచ్చుకు ని ఏవైనా రెండు మాటలు అంటే.. వాటిపై మంత్రులు రెచ్చిపోతున్నారు. తీవ్రస్థాయిలో

మిగతా 7లో..

## పవన్ నిర్ణయాల వెనుక

# కారణాలేంటి ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనకు విజయవాడలో అద్భుతంగా తీర్చిదిద్దిన క్యాంప్ ఆఫీసుని వద్దు అనుకున్నారు. దాని కోసం ఎనభై లక్షల దాకా ఖర్చు చేసింది కూటమి ప్రభుత్వం. అలా సకల హంగులతో ఆధునీకరించింది. అలాంటి సువిశాలమైన క్యాంప్ ఆఫీసుని, హార్ట్ ఆఫ్ ద సిటీగా ఉన్న దానిని వదులుకున్నారు పవన్ అంటే ఆయన నిర్ణయం వెనక కారణాలు ఏమిటి అన్న చర్చ సాగుతోంది. పవన్ తీరు చూస్తే ఉప ముఖ్యమంత్రిగా చాలా పరిమితులను విధించుకుని మరీ పని చేస్తున్నారు. అది ఆయనకు ఆయనే పెట్టుకున్నట్లుగా కూడా ఉంది అని అంటున్నారు. ఆయన తన శాఖ తన పని అన్నట్లుగానే ఉంటున్నారు. ఆయన పిఠాపురంలో వరద బాధితులను పరామర్శించారు. అక్కడ వరద నష్టం గురించి స్వయంగా వెళ్ళి తెలుసుకున్నారు. అదే సమయంలో ఆయన బెజవాడకు వరదలు వస్తే పర్యటించలేదు అన్న విమర్శలు ఎదుర్కొన్నారు. అయినా సరే పవన్ కి పిఠాపురం సొంత నియోజకవర్గం కాబట్టి అక్కడికి ఇక ప్రజా ప్రతినిధిగా బాధ్యత వెళ్లారు అని అంటున్నారు. ముఖ్యమంత్రి హోదాలో చంద్ర

మిగతా 7లో..

## తిరుమలలో అనంత పద్మనాభ వ్రతం

# తిరుచానూరులో పవిత్రోత్సవాలు



**తిరుమల, విశ్వంవాయిస్ న్యూస్ :** తిరుమలలో సెప్టెంబరు 17వ తేదీన అనంత పద్మనాభ వ్రతాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వారును ఆలయం నుండి ఊరేగింపుగా శ్రీభూవరాహస్వామి ఆలయం పక్కనున్న స్వామివారి పుష్కరిణి చెంతకు అర్చకులు ఆగమోక్తంగా తీసుకువెళ్లి పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రీవారి సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్వామి పుష్కరిణిలో అభిషేకాదులు నిర్వహించి తిరిగి ఆలయానికి వేంచేపు చేస్తారు. కాగా అనంతుడు అనగా ఆదిశేషుడు. ఆదిశేషుడుపై అనంతపద్మనాభస్వామివారి అవతారంలో ఉన్న శ్రీమహా విష్ణువును ప్రార్థిస్తూ గృహస్థులు సౌభాగ్యంకోసం ఈ వ్రతాన్ని

మిగతా 7లో..

## మమత నిర్వేదం...

# రాజీనామా రాగం



**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నోట తొలిసారి రాజీనామా మాట వచ్చింది. ఆమె 2011 నుంచి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉంటూ వస్తున్నారు. ఇప్పటికి 13 ఏళ్లుగా ఆమె ఆ పదవిలో ఉన్నారు. హ్యాట్రిక్ లేడీ సీఎం గా కూడా రికార్డు క్రియేట్ చేశారు. పశ్చిమ బెంగాల్ లో ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సైతం బీజేపీని వెనక్కి నెట్టి ఎక్కువ ఎంపీ సీట్లను తృణమూల్ కాంగ్రెస్ గెలుచుకుంది. అటువంటి మమతా బెనర్జీకి జూనియర్ డాక్టర్ల నిరసనలు సెగ రేపేలా ఉన్నాయి. కోల్‌కతాలో ఆర్‌జి కర్ మెడికల్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థినీ హత్యాచారానికి గురైన దారుణ ఘటనను నిరసిస్తూ జూనియర్ డాక్టర్లు అక్కడ

మిగతా 7లో..

# నీకు 15 వేలు... నీకు 18 వేలు...

## ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ వ్యంగ్యాస్త్రాలు



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** సామాజిక మాధ్యమాలలో ఇపుడు ఇదే సెన్సేషన్ గా ఉంది. నీకు పదిహేను వేలు నీకు పద్దెనిమిది వేలు ఏంటి అంటే టీడీపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్న మాట. ప్రతీ ఇంటికీ టీడీపీ నేతలు వెళ్ళి ఆ ఇంట్లో ఏ ఒక్కరినీ వదలకుండా ప్రతీ వారికీ టీడీపీ కూటమి ఇచ్చిన హామీలు అన్నీ చెబుతూ మొత్తం కుటుంబానికే లక్షలలో నగదు బదిలీ పథకాలు వచ్చి అపర కుబేరులు అవుతారు అని చెప్పుకొచ్చారు. ప్రతీ వెల్ఫేర్

మిగతా 7లో..

# హైడ్రాను రద్దు చేయాలని పిటిషన్

## అప్పుడు లేని అభ్యంతరాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయని ఆగ్రహం



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** హైదరాబాద్, నగరం చుట్టుపక్కల ప్రాంతంలోని చెరువుల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాకు రూపకల్పన చేశారు. ఇందుకు జీవో 99ని తీసుకొచ్చారు. అక్రమ కట్టడాల కూల్చివేత, సర్కార్ ఆస్తుల కాపాడడం హైడ్రా ముందున్న లక్ష్యాలు. జూన్‌లో ఏర్పాటైన హైడ్రా.. అప్పటి నుంచి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఉన్న వాటిని, నాలాలు ఆక్రమించి నిర్మించిన కట్టడాలను

మిగతా 7లో..





## ఇసుక అక్రమాలకు

# అడ్డుకట్ట పడేనా ?

- గుండాల స్టాక్ పాయింట్ వద్ద అసలు ఏం జరుగుతోంది..?
- ఆంధ్ర ఆధార్ టూ తెలంగాణ అన్లోడింగ్ నిజమా..?
- ఇందులో ప్రమేయం ఉన్న అధికారులు ఎవరు..?
- ప్రశ్నిస్తున్న ఎటపాక మండల ప్రజానీకం...!

ఎటపాక , విశ్వం వాయిస్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక పాలసీకి కొందరు తిలోదకాలు ఇస్తున్నారు. గృహాలు నిర్మించుకునే సామాన్య ప్రజానీకం ఇబ్బందులు పడకుండా ఉండాలని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక పాలసీని రాష్ట్రంలో ప్రవేశపెట్టారు. అయితే నదీ పరివాహక

మిగతా 7లో..






## ప్రజలపై కేటీఆర్

# కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రం కోసం దశాబ్దాల పాటు ఉద్యమం కొనసాగింది. మలిదశ ఉద్యమాన్ని కేసీఆర్ నెత్తిన వేసుకోగా.. ఆయన హయాంలోనే ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగింది. అయితే.. ఉద్యమం వేళ కేసీఆర్ నిత్యం ఆంధ్ర నాయకులపై మండిపడేవారు. ఆంధ్ర ప్రభుత్వం వల్ల తెలంగాణకు అన్యాయం జరుగుతోందంటూ సభలు, సమావేశాల్లో చెబుతుండేవారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చాక మన రాష్ట్రం మనదే.. మన ఉద్యోగాలు మనవేనంటూ ఎన్నో సందర్భాల్లో స్టేట్‌మెంట్లు ఇచ్చారు. దాంతో కేసీఆర్ వ్యాఖ్యలతో చాలా వరకు ఆంధ్ర జనం ఆ సమయంలో వణికిపోయారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ ఫ్యూచర్ ఏంటని చాలా వరకు హైదరాబాద్‌లోని ఆంధ్రా జనంలో ఇన్ సెక్యూర్ ఫీల్ ఉండేది. అలా అని ఎప్పుడు కూడా ఆంధ్రా ప్రజలపై దాడులు కానీ, వారిని అడ్డుకోవడం కానీ చేయలేదు. దాంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. ఎప్పటిలాగే పనులు చేసుకుంటూ వెళ్లిపోయారు. ఆ తరువాత రాష్ట్రం ఏర్పాటైంది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. అయినప్పటికీ వారి పట్ల పెద్దగా ఎలాంటి చర్యలకు పాల్పడలేదు. దాంతో ఎక్కడి వారు

మిగతా 7లో..

## టీడీపీ మెడకు విశాఖ

# స్టీల్ ప్లాంట్ సమస్య

## రాజీనామాలకు సిద్ధమన్న పల్లా



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో మరోసారి విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్య తెరపైకి వచ్చింది. స్టీల్ ప్లాంట్ లో కొన్నిరోజులుగా ముడిసరుకు కొరత రావడంతో కార్మికులు ఆందోళనకు దిగారు. ముడిసరుకు కొరత తీరకపోతే ప్లాంట్ మూతపడుతుందన్న వార్తలు వారిని కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో కార్మికుల నిరసనలకు ఇవాళ వైజాగ్

మిగతా 7లో..

## బీజేపీ సభ్యత నమోదు స్టాల్ ప్రారంభించిన

# మంత్రి సత్య కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** భారతీయజనతాయువ మోర్చ తూర్పుగోదావరి జిల్లా ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత నమోదు స్టాల్ ప్రారంభించిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ సెప్టెంబర్ రెండో తారీఖున మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తొలి సభ్యత్వంతో దేశ వ్యాప్తంగా సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించారు. సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా బీజేపీ జిల్లా కార్యాలయంలో భారతీయ జనతా యువ మోర్చా జిల్ల అధ్యక్షులు కందికొండ రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బీజేపీ సదస్యత

మిగతా 7లో..

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం/ సెప్టెంబర్/15/2024

04


www.viswamvoice.com


## 29న పెంటగట్ల మణికుమార్‌కు
# గౌరవ డాక్టరేట్ ప్రధానం



**రాజానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం, కొండ గుంటూరు గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్, ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరి ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పెంటగట్ల మణికుమార్ ఈనెల 29న హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్ బొగ్గుల కుంటలోని, తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆసియా వేదిక్ అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ స్ఫూర్తి అకాడమీ (ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ)స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్,పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో,స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో,ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో గౌరవ డాక్టరేట్ అవార్డును అందిస్తున్నట్లు ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ అకాడమీ, స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్,స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఫౌండర్ అండ్ చైర్మన్,లయన్ డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు.గత 10 సంవత్సరాలుగా పలు సంస్థలలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ తన వంతుగా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తు,పలు రంగాలలో రాణిస్తున్నందుకుగాను మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్,ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరి ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పెంటగట్ల మణికుమార్ కు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేయడం జరిగుతుందని డాక్టర్ ఆకుల రమేష్ తెలిపారు. డాక్టరేట్ అవార్డు కు సంబంధించిన కన్ఫర్మేషన్ పత్రాన్ని ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ అకాడమీ, స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో కార్యాలయంలో సంస్థ నిర్వాహకులు డాక్టర్ ఆకుల రమేష్, ప్రధాన కార్యదర్శి ఇమిడి శెట్టి రవీందర్ ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరి ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు,మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్ పెంటగట్ల మణికుమార్ కు అందించారు.మణి అన్న బ్లడ్ ఆర్మీ ఫౌండర్ పెంటగట్ల మణికుమార్ గౌరవ డాక్టరేట్ అవార్డు ఎంపికై నందుకు మనహక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ నాయకులు, ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరి ఆర్గనైజేషన్ నాయకులు, మణి అన్న బ్లడ్ ఆర్మీ సంస్థ సభ్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.


## లక్ష్మీ గణపతి వర్తక సంఘం ఆధ్వర్యం లో గణపతికి పుస్తకాలు పెన్నలుతో అలంకరణ



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** వినాయకచవితి సందర్భంగా క్వారీ మార్కెట్ సెంటర్లో లక్ష్మీ గణపతి వర్తక సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి మహెూత్సవ సందర్భంగా శనివారం 8వరోజు గణపతికి పుస్తకాలు పెన్నలుతో అలంకరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాసరి గురునాధరావు, కొండపల్లి చిన్నారావు, ఏడిద వెంకటేష్,కాలేపు వీరభద్రరావు, కాలేపు మహేష్,నక్కిన సురేష్, ఆసుపు కుమార్, వి నాగరాజు ,దాసరి బంగారు బాబు,అల్లంకి రోహిత్ కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయండి

### అర్బన్ ఎస్పీని కోరిన గొట్టిముక్కల



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలుచేసి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐపీఎస్ ను మర్యాదపూర్వకంగా కలిసి కోరిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు. అనంతరావు మాట్లాడుతూ పోలీసు స్టేషన్ లలో పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసి, నష్ట పరిహారం అందేలా కృషి చేయాలని కోరారు. స్టేషన్ లో ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు అయ్యేవిధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అనతికాలంలోనే జిల్లా లో మంచి పేరు సంపాదించుకుని ప్రజల మన్ననలు పొందుతున్నందుకు ఈసందర్భంగా ఎస్పీని అనంతరావు అభినందించారు.

# బిజెపి ఆడుతున్న సరికొత్త నాటకం "క్రిమిలేయర్"



### స్వతంత్ర జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బర్రే ఆనంద్ కుమార్

### రాజ్యాంగ వ్యతిరేక శక్తులపై పోరాడాలని కార్యకర్తలకు పిలుపు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) కార్యకర్తల సమావేశం శుక్రవారం రాజమండ్రిలో ఉన్న పార్టీ కార్యాలయంలో జరిగింది. ముందుగా కార్యకర్తలంతా కార్యాలయం నుంచి ర్యాలీగా క్వారీ మార్కెట్ సెంటర్ వరకు నినాదాలతో ఊరేగింపు చేస్తూ వెళ్లి, అక్కడ ఉన్న మహాత్మా పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్,మాన్యవర్ కాన్షీరాం విగ్రహాలకు పూల మాలంకరణ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లాలో వివిధ మండలాలు, నియోజకవర్గాల నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులు తమ తమ ప్రాంతాలలో "స్వతంత్ర జనతా పార్టీ" బలోపేతానికి చేస్తున్న కృషిని వివరించారు.అనంతరం పార్టీ చీఫ్ బర్రే ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, దేశంలో అత్యంత ప్రమాదకరమైన పార్టీ బిజెపి అని,అణగారిన వర్గాలకు, రాజ్యాంగబద్ధమైన హక్కులు లేకుండా చేయడానికి ఎన్ని కుట్రలు, పన్నాగాలు పన్నడానికైనా బిజెపి ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని అన్నారు. కులం, దేశంలో బలంగా ఉన్నప్పుడు, ఆ కులం వల్ల,కోట్లాదిమంది ప్రజలు అసమానతలకు గురవుతున్నప్పుడు, కులగణన చేపట్టకుండా, సమానత్వ సమాజాన్ని ఎలా నిర్మించగలుగుతారని ప్రభుత్వాలను, ఆయన ప్రశ్నించారు. తక్షణమే కులగణన చేపట్టాలని స్వతంత్ర జనతా పార్టీ తరఫు నుంచి డిమాండ్ చేస్తున్నట్లుగా తెలిపారు. రాజ్యాంగ విరుద్ధంగా సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పును, క్రిమిలేయర్‌ను తమ పార్టీ వ్యతిరేకిస్తున్నట్లుగా తెలిపారు. బిజెపికి సరికొత్త మనువుగా మందకృష్ణ దొరికాడని,ఎస్సీ,ఎస్టీ లకు రాజ్యాంగ బద్ధంగా రావలసిన హక్కులను కాలరాసేందుకు, భవిష్యత్తు లేకుండా చేసేందుకు మంద కృష్ణను ప్రధాన ఆయుధంగా బిజెపి వాడుకుంటుందని,ఈ విషయాన్ని క్రమక్రమంగా అందరూ అర్థం చేసుకుంటున్నారన్నారు. భూస్వామ్య, ఆధిపత్య కుల రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా స్వతంత్ర జనతా పార్టీ (రిపబ్లిక్) ఎదుగుతుందని, కొన్ని ఆర్థికపరమైన సమస్యలు ఉన్నప్పటికీ, వాటిని దాటుకొని తొందరలోనే పాలక పార్టీగా మారేందుకై అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు.నవంబర్ 26వ తేదీ రాజ్యాంగ ఆమోద దినోత్సవం రోజున వేలాది మంది కార్యకర్తలు, పార్టీ శ్రేయోభిలాషులు, సమతావాదులు,కుటుంబాలతో సహా కలిసి వచ్చి, కలుద్దాం - గెలుద్దాం కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పిలుపునిస్తూ కరపత్రాన్ని ఈ కార్యక్రమంలో భాగంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో వివిధ మండలాలు,నియోజకవర్గాల నుంచి వచ్చిన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## కోతులు కుక్కలు పందులు బెడద
# నివారించండి మహాప్రభు

### హామీల తప్ప ఆచరణ శూన్యం.. రోడ్లమీద పశువులతో వాహనదారులు ఇక్కట్లు







**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** కోరుకొండ పరిసర ప్రాంతాల ప్రజలు అనునిత్యం తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్య కోతులు కుక్కలు పందులు అనడం ఎటువంటి సందేహం లేదు. కోరుకొండ, పశ్చిమగోనగూడెం, జంబుపట్నం, కాపవరం తదితర గ్రామాల్లో అనునిత్యం కోతులు ఇండ్లలో ప్రవేశించి మహిళలను,వృద్ధులను భయభ్రాంతులకు గురి చేస్తూ వంటింట్లోని సామాన్లు సైతం పక్కవారి డాబాల మీదకు పరిమితం చేస్తున్నాయి. అదేవిధంగా పందులు కూడా రాత్రుళ్ళు, పగలు యదేచ్ఛగా సంచారం చేయడం తద్వారా పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా తయారై దోమలకు నెలవుగా మారడం తద్వారా వివిధ వ్యాధులు వ్యాప్తికి కారణం అవుతున్నాయి. ఇక గ్రామాల్లోని అన్ని వీధుల్లో గ్రామ సింహాలు విచ్చలవిడిగా తిరుగుతూ చిన్నారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న సందర్భాలు కొక్కోలాలుగా ఉన్నాయి. వీటన్నిటికీ తోడు డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఇళ్లల్లోని వాడకం నీటితో పాటు వర్షపు నీరు రోడ్లపై నిలిచి ప్రధాన రహదారులు సైతం పిల్ల కాలువలను తలపిస్తున్నాయి. కోరుకొండ ప్రధాన రహదారిపై పశువుల రాత్రి పగలు రోడ్ల మీద సంచరిస్తూ వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయి. మనిషి జీవన పోరాటం సమస్య ఎలా ఉన్న అనునిత్యం ఈ సమస్యలతో ప్రతి ఒక్కరు సతమతమవుతూ న్నారు. ఈ సమస్యలపై పలు గ్రామాల్లో గ్రామపంచాయతీ నుండి జిల్లా కలెక్టర్ వరకు ఫిర్యాదు చేసిన అధికారులు నామమాత్రపు చర్యలు చేపడతామని హామీలు ఇస్తూ కాలం వెళ్లదీస్తున్నారు తప్ప ఆచరణకు నోచుకోవడం లేదు. ఇకనైనా ఉన్నతాధికారులు ఈ సమస్యలపై సమాలోచనలు చేసి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. కోరుకొండ మండలంలోని ప్రజలు అధికారులను అన్నింటికంటే ముందుగా ఈ సమస్యను పరిష్కరించాలని, తద్వారా ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని కోరుతున్నారు. అధికారులు ఏమాత్రం స్పందిస్తారో వేచి చూద్దాం.

## వరద బాధితులకు అండగా నిలిచిన
# సి.సి.యమ్.చారిటబుల్ ట్రస్టు ,క్రైస్ట్ గాస్పెల్ చర్చ్ దాతృత్వం

### రెండు వేలమంది వరద బాధితులకు ఆహారం, బ్రెడ్స్ అందజేత





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజమండ్రికి చెందిన సి.సి. యమ్. చారిటబుల్ ట్రస్టు, గుంటూరుకు చెందిన క్రైస్ట్ గాస్పెల్ చర్చ్ టీం సంయుక్తంగా ఆర్థిక సహాయ సహకారాలతో విజయవాడలో వరద బాధితులకు అండగా నిలిచారు. వరదలలో చిక్కుకుని, ఆకలి, దప్పికలతో ఇబ్బందులు పడుతున్న వరద బాధితులకు అండగా సుమారుగా 2000 వేల మందికి బ్రెడ్స్, లేడిస్ శానిటరీ,అగ్గిస్,వాటర్ బాటిల్స్, చెక్కవడలు, వేరుశెనగ ఉండలు, దోమల అగరబత్తులు, బిస్కట్ ప్యాకెట్లు, పాల ప్యాకెట్లు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా సి.సి.యమ్. చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డా.ద్వారపూడి శ్రీను మాట్లాడుతూ విజయవాడలో వరద బాధితులకు అండగా రెండవసారి నిల్వ ఉండే ఆహార పదార్థాలు ప్రతి ఇంటికి వెళ్ళి అందిండం జరిగింది అన్నారు. దాతలు ఎవరైనా ముందుకొచ్చి సహకరిస్తే చీరలు, దుప్పట్లు, పంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.సి.యమ్. ట్రస్టుకు ఆర్థికంగా సహకరించిన దాతలందరికి మరియు ఆర్థికంగా,శారీరకంగా సహాయ సహకారాలను అందించిన క్రైస్ట్ గాస్పెల్ చర్చ్ నిర్వహకుడు పాస్టర్ జాన్,వారి సంఘ సభ్యులందరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పాస్టర్ జాన్ మాట్లాడుతూ రెండవ సారి వరద బాధితులకు సహాయం చేయడం దేవుడిచ్చిన భాగ్యమని అన్నారు. ఈ సేవాకార్యక్రమంలో ఆర్థికంగా, శారీరకంగా సహాయసహకారాలు అందించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, క్రైస్ట్ గాస్పెల్ టీం సభ్యులు ఆహార పదార్థాలు అందించడంలో చాలా బాగా సహకరించారు.

# విజయవాడ వరద బాధితులకు 80 వేల విరాళం

### రూరల్ ఎమ్మెల్యే గోరంట్లకు అందజేసిన గాండ్ల తెలికుల సంఘం నాయకులు



**రాజమహేంద్రవరంరూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** గాండ్ల తెలికుల,దేవ తెలికుల కుల బంధువుల సహకారంతో విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయ నిధికి అందించడానికి 80వేల రూపాయల విరాళాన్ని వసూలు చేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేరున డిడి తీసి రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగవరపు సత్యనారాయణ, మురపాక వీరభద్రరావు, పోలిపల్లి శ్రీనివాస్, దూది రాము, గండేపల్లి రాజారావు, సింగవరపు నాని, కుమిలి కోటేశ్వరరావు,నరవ విశ్వం, సుభద్రా దేవి గారు,అలమండ రాము, భారతి పాల్గొన్నారు. విరాళాలు ఇచ్చిన సంఘీయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## గంగిశెట్టి భాస్కరరావు వరద బాధితుల
# సహాయార్థం 25 వేలు విరాళం

### పాలచర్లలో గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న బత్తుల




**కోరుకొండ, విశ్వంవాయస్ న్యూస్ :** రాజానగరం మండలం పాలచర్లలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నెలకొల్పిన గణపతిని జనసేన పార్టీ నా సేన కోసం -నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం పాలచర్లలో బత్తుల వెంకటలక్ష్మి ఎన్డీఏ నాయకుల ఆధ్వర్యంలో గణేష్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎన్డీఏ నాయకులు వెంకటలక్ష్మికి పూలమాలవేసి సాల్వతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పాలచర్ల గ్రామానికి చెందిన గంగిశెట్టి భాస్కరరావు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పిలుపు మేరకు విజయవాడ వరద బాధితుల సహాయార్థం 25 వేల రూపాయల చెక్కును శాసనసభ్యులు సతీమణి బత్తుల వెంకటలక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు గంగిశెట్టి చంటిబాబు, గంగిశెట్టి వసంత రాయుడు, గంగిశెట్టి రాజేంద్ర,సురపురెడ్డి రాజారావు, దాసరి శ్రీను, తిరుమలశెట్టి శ్రీను, తోట రామకృష్ణ, గుర్రాల చలం, గణేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని
# సందర్శించిన బత్తుల



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం కాటవరం గ్రామంలో గ్రామ సచివాలయం నందు రాజమండ్రిలో వైద్య సేవలు అందిస్తున్న అనూష హాస్పిటల్, శ్రీ సాయి రామ్ డెంటల్ హాస్పిటల్, ఇంప్లాంట్ సెంటర్, డా.అగర్వాల్ ఐ హాస్పిటల్, డెల్టా హాస్పిటల్స్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం సందర్శించి ప్రజలకు అందుతున్న వైద్య సేవలను దగ్గరుండి పర్యవేక్షించి వైద్యులతో మాట్లాడిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి. ఈ కార్యక్రమంలో కాటవరం జనసేన నాయకులు కాట్రగడ్డ అబ్బులు, తణుకు రమేష్ బాబు, మండల కన్వీనర్ విజయ్ శంకర్ , ఎన్డీయే నాయకులు చిట్టూరి రంగారావు , గుడపాటి శ్రీనివాస్, గుడపాటి సురేష్ బాబు, మద్దిపాటి చౌదరి, గుడపాటి జయరాం పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అడ్డాల బదిరెడ్డిలకు పలువురు జన సైనికులు అభినందనలు

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** కోరుకొండ మండల జనసేనపార్టీ వివిధ విభాగాలకు సంబంధించి కమిటీని రాజానగరం శాసనసభ్యులు బలరామకృష్ణ నియమించిన విషయం పాఠకులకు విదితమే. శనివారం జనసేన పార్టీ నూతన కమిటీకి సంబంధించిన పలువురికి జన సైనికులు,వీర మహిళలు, ఎన్డీఏ నాయకులు తదితరులు అభినందనలు తెలియజేశారు. జనసేన పార్టీని రాజానగరం నియోజకవర్గంలో అన్ని విభాగాల్లో బలోపేతం చేయాలన్న లక్ష్యంతో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పార్టీలో శ్రమించే వారికి పదవులు కట్టబెట్టారని జన సైనికులు వీర మహిళలు హర్షం వ్యక్తం చేశారు. నూతన కమిటీ క్షేత్రస్థాయిలో అన్ని వర్గాల ప్రజలతో మమేకమై, పార్టీని మరో బలోపేతం చేయడానికి తీవ్రంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

## కష్టాల కడలిలో నాలుగు గ్రామాల విద్యార్థులు



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేరు వరదలకు పూర్తిగా శిథిలమైపోయిన అప్పన్న పాలెం బ్రిడ్జి. దీంతో ఏలేశ్వరం అప్పన్నపాలెం రాకపాకలో పూర్తిగా ఆగిపోయాయి. అప్పన్నపాలెం నుండి ఏలేశ్వరంలో వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో సుమారు వందమంది విద్యార్థులు తమ చదువులను కొనసాగిస్తున్నారు. అయితే బ్రిడ్జ్ పూర్తిగా శిథిలం అయిపోవడంతో ఏలేశ్వరం వచ్చి చదువుకునేందుకు మార్గం లేక కష్టాల కడలిలో చిక్కుకున్నారు. వీరు ఏలేశ్వరం పాఠశాలకు రావాలంటే ఇర్రిపాక, సోమవారం, ఎర్రవరం మీదుగా సుమారు 30 కిలోమీటర్లు ప్రయాణం చేసి ఏలేశ్వరం రావాల్సి ఉంటుంది. నాయకులు అధికారులు తమ కష్టాలను తీర్చేందుకు ఆర్టీసీ బస్సులను అప్పనపాలెం వరకు తీసుకు రావాలని విద్యార్థులు కోరుతున్నారు.

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు..

## అత్యాధునిక యూనివర్సల్ హాస్పిటల్స్ ప్రారంభం

- ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోంది
- యూనివర్సల్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవంలో రాష్ట్ర మంత్రులు వై. సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్
- నిష్ణాతులైన వైద్యులు, ప్రపంచ స్థాయి సాంకేతిక సంపత్తితో యూనివర్సల్ హాస్పిటల్స్
- రాష్ట్రంలో తొలిసారిగా 'నీ ప్లస్' అగ్‌మెంటెడ్ రియాలిటీ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆధునిక వైద్య సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ,వైద్య విద్యా శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్ అన్నారు. నిష్ణాతులైన వైద్యులు, ప్రపంచ స్థాయి సాంకేతిక సంపత్తితో తీర్చిదిద్దిన యూనివర్సల్ హాస్పిటల్స్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్‌తో కలసి ఆయన ప్రారంభించారు. స్థానిక దానవాయిపేట మెయిన్ రోడ్డులో శనివారం జరిగిన ఈకార్యక్రమానికి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్, బి. బలరామకృష్ణ, కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చల్లా శంకరరావు తదితర ప్రముఖులు అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో అత్యాధునిక హాస్పిటల్స్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. రాష్ట్రాన్ని సంపూర్ణ ఆరోగ్యాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దటమే తమ లక్ష్యమని వెల్లడించారు. అనంతరం, మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పేద ప్రజలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మెరుగైన వైద్య చికిత్సల కోసం పెద్ద పెద్ద నగరాల్లోని ఆసుపత్రులకు తరలి వెళ్లాల్సిన అవసరం లేకుండా, అత్యంత ఆధునికంగా యూనివర్సల్ హాస్పిటల్స్ ను ప్రారంభించడం ఈ పరిసర ప్రాంతాల ప్రజలకు మేలు చేస్తుందని మంత్రి దుర్గేష్ అన్నారు. యూనివర్సల్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ ఆరుమిల్లి రాజేంద్రబాబు మాట్లాడుతూ, అత్యంత అనుభజ్ఞులైన వైద్య నిపుణులు, అంతర్జాతీయ స్థాయి సాంకేతికత సంపత్తితో యూనివర్సల్ హాస్పిటల్స్ సేవలందిస్తుందని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలనే లక్ష్యంతో, రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా 'నీ ప్లస్' అగ్‌మెంటెడ్ రియాలిటీ సాంకేతికతను అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ఈ టెక్నాలజీ ద్వారా మోకీలు మార్పిడి, తుంటి మార్పిడి, విరిగిన ఎముకలకు శస్త్రచికిత్సలు, ఆర్థ్రోస్కోపీ, కీళ్ల నొప్పులకు చికిత్సలు, మెడ, వెన్నునొప్పులకు చికిత్సలను అత్యాధునిక విధానంలో నిర్వహించవచ్చని అన్నారు. నీ ప్లస్ ద్వారా మోకీలు మార్పిడి చికిత్సలను అత్యంత కచ్చితత్వంతో సులువుగా చేయవచ్చని, ఈ విధానంలో అతి తక్కువ కోటతో సర్జరీ చేయడం వల్ల పేషెంట్ త్వరగా కోలుకోగలుగుతారని తెలిపారు. యూనివర్సల్ హాస్పిటల్స్ నందు, డాక్టర్ ప్రశాంతి కోనేరు నేతృత్వంలో చిన్నపిల్లలు, నవజాత శిశు విభాగం, డాక్టర్ ఆరుమిల్లి కృష్ణ ఫణీంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో చర్మ సంరక్షణ, సౌందర్య చికిత్సా విభాగం, డాక్టర్ స్ఫూర్తి కొల్లూరి సారథ్యంలో క్యాన్సర్ వ్యాధి చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. తమ హాస్పిటల్స్ నందు అందుబాటులో ఉన్న అత్యాధునిక చికిత్సలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రాజేంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆరుమిల్లి ప్రసాద్ చౌదరి, డాక్టర్ ఆరుమిల్లి సీతారత్నం,పలువురు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## పేద ఉత్తమ విద్యార్థికి జెసిఐ పెరల్స్ లామ్ ప్రతిభ పురస్కారం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జెసిఐ) వారోత్సవాలు సందర్భంగా జెసిఐ పెరల్స్ లామ్ ఆధ్వర్యంలో క్వారీపేట మున్సిపల్ హైస్కూల్ లో విద్యార్థులకు ప్రతిభ పురస్కార అవార్డ్స్ కార్యక్రమ నిర్వహణ జరిగింది. అందులో భాగంగా సర్వోత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థి దుర్గ సరన్‌కు ప్రతిభ అవార్డును అందచేశారు,దీనితో పాటు 2,000 రూపాయల నగదు బహు మతి కూడా అందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్య క్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ ఆశ మాట్లాడుతూ పిల్లలకి ఇలాంటి అవార్డు ఇవ్వటం ద్వారా విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచి మంచి విద్యార్థులుగా మరింత ఉన్నతంగా ఎదగడానికి ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం తమ స్కూల్లో నిర్వహించినందుకు జెసిఐ పెరల్స్ ప్రెసిడెంట్ రామదేవు గీతకి ధన్యవాదాలు తెలిపారు. జెసిఐ పెరల్స్ ప్రెసిడెంట్ రామదేవు గీత మాట్లాడుతూ జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ప్రతీ సంవత్సరం వారోత్సవాలు నిర్వహిస్తుందని దానిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద, ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారం అందజేయడం ద్వారా విద్యార్థులలో వారి ప్రతిభ పట్ల విశ్వాసాన్ని పెంచి మరింత ఉన్నతంగా జీవితంలో ఎదిగేలా ప్రోత్సహించడానికి ఈకార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నా రు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు, తల్లిదండ్రులు, స్కూల్ టీచర్లు,జెసిఐ పెరల్స్ సెక్రటరీ లావణ్య,ట్రెజరర్ ఐశ్వర్య,సుధా, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

### కొట్టే వారి ఇంట జరిగిన గణపతి హెూమంలో పాల్గొన్న బత్తుల



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిల్లంక గ్రామంలో కొట్టే వెంకటలక్ష్మి వారి కుమారులు కొట్టే కుమారస్వామి, కొట్టే రామ్ దుర్గేశ్ ఇంట జరిగిన గణపతి హెూమం పూజా కార్యక్రమంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మిపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పోలిన కృష్ణ, తూముల రాజు, తూముల లక్ష్మణ్, తూముల రామకృష్ణ, తూముల తాతాజీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### 200 కుటుంబాలకు

## నిత్యవసర సరుకులు పంపిణీ



**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** జీసస్ గ్రేస్ మినిస్ట్రీస్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ వెన్నపు ప్రసాద్ పాల్ ఆధ్వర్యంలో విజయ వాడ వరద బాధితులకు రాజ రాజేశ్వరి పేట మరియు వాంబే కాలనీలో 200 కుటుంబాలకు కిరాణా సరుకులు కంది పప్పు, గోధుమ పిండి, పంచ దార మరియు నూనె పాకెట్స్ పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కుంపట్ల పాల్ ప్రసాద్ రాజనాల ఆమోస్ , మారే లక్ష్మి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయవాడ పట్టణంలో వచ్చిన వరద కారణంగా ఎన్నో కుటుంబాలు నిరాశ్రయులు అయ్యారు అన్నారు. ఇది భయంకరమైన ప్రకృతి విపత్తు అని గతంలో ఎప్పుడూ ఇటువంటి భయంకరమైన వరద ప్రమాదం జరగలేదని స్థానికులు చెబుతున్నారు. ఎంతోమంది వచ్చి సహాయం చేస్తున్నారు. మేము కూడా కొంతమందికి సహాయం చేయాలని అటువంటి సదుద్దేశంతో విజయవాడ వెళ్లి 200 కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. పది రోజులు నీటిలోనే ఉండిపోయి ఎన్నో కష్టాలు అనుభవించిన వారి జీవితాల్లో ఇప్పుడిప్పుడే కొంచెం కొంచెంగా కోరుకుంటున్నారని అన్నారు. అక్కడున్న ప్రజలందరూ త్వరలోనే ఆ విపత్తు నుండి కోలుకోవాలని మళ్లీ మంచి జీవితం అక్కడ ప్రజలకు దేవుడు అనుగ్రహించాలని ప్రార్థన చేసామని ఈ సందర్భంగా తెలియజేశారు.

## రాజీ మార్గమే.. రాజమార్గం

- జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు సత్వర పరిష్కార దిశ గా చర్యలు
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, గంధం సునీత




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** జాతీయ లోకాదలత్‌లో వివిధ కేసులు సత్వర పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, గంధం సునీత అన్నారు. శనివారం 3వ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో జిల్లా జడ్జి గంధం సునీత పాల్గొని లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంధం సునీత మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గం అన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో స్పెషల్ లోకాదలత్, జాతీయ లోకాదలత్లో గత సంవత్సరంలో 100కోట్లు రూపాయల వరకు లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. సుప్రీం కోర్ట్, హైకోర్టు వారి ఆ దేశాల మేరకు ఇన్సూరెన్స్, సివిల్ తగాదాలు, మోటారు వాహన ప్రమాదాలు, రాజీ పడతగ్గ క్రిమినల్ కేసుల పరిష్కారం లబ్ధిదారులు చేసుకోవచ్చన్నారు. వివిధ కేసులు రాజీపడదగిన కేసుల పరిష్కారానికి చొరవ చూపేందుకు రాజీమార్గం ద్వారా కక్షిదారులకు సత్వర న్యాయం చేయాలనే లక్ష్యంతో డిఎల్ ఎస్ ఏ పని చేస్తుందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా తక్షణం రాజీ చెయ్యడం వల్ల ఉభయులకు సత్వర న్యాయం జరుగుతుందని, ఇందువల్ల ఇన్సూరెన్స్ కంపెనీ లకు కూడా ఎంతో మేలు జరిగే అంశం అని పేర్కొన్నారు. కక్షి దారుల్లో లోకాదలత్‌లపై మరింతగా అవగాహన పెంచి సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడం మనందరి సామాజిక బాధ్యత అని తెలిపారు. రాజీ పడతగ్గ కేసులను జాతీయ లోకాదలత్ లో రాజీ మార్గం ద్వారా 4 గురు లబ్ధిదారులకు నష్ట పరిహారం అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా అగ్నిప్రమాదం జరిగిన సందర్భంగా అడబాల దేవిప్రసాద్‌ని వారికి కోటి ఆరు లక్షల రూపాయలు, శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా మాధురి శివశంకర్ వారికి 60 లక్షల రూపాయలు, టాటా జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా బి. మహేష్ కు మార్ వారికి 25 లక్షల రూపాయలు, ఓరియంటల్ ఇన్సూ రెన్స్ కంపెనీ ద్వారా జి సతీష్ కుమార్ వారికి 20లక్షల 75వేల రూపాయలు లబ్ధిదారులకు చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో 1వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఆర్.శివకుమార్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరి యు సీనియర్ సివిల్ న్యాయ మూర్తి, కె.ప్రకాష్ బాబు,రాజమండ్రి బార్ అసోసియేషన్ సెక్రటరీ, పి.రమేష్, అదనపు జిల్లా న్యాయమూర్తులు,సీనియర్ సివిల్ న్యాయమూర్తులు జూనియర్ సివిల్ జడ్జిలు,లాయర్లు, డి ఎల్ ఎస్ ఎ సిబ్బంది, కక్షిదారులు, కంపెనీ ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితంలో విద్య ఎంతో కీలకం

- విద్యార్థులు ఎన్నుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలి
- సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు




**లాలా చెరువు, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు విద్యాభ్యాస సమయంలో లక్ష్యసాధన దిశగా క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు విద్యార్థులకు పిలుపునిచ్చారు. శనివారం శాసనసభ్యులు వాసు, స్థానిక నాయకులు అధికారులతో కలిసి లాలా చెరువు మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల సందర్శించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఆదిరెడ్డి వాసు విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాసాధనలో పరిపూర్ణత చెంది ఉన్నత స్థానాలను అధిరోహించేందుకు విద్య ఎంతో కీలకమని ఆదిశగా విద్యార్థులు క్రమశిక్షణతో విద్యాభ్యాసాన్ని పూర్తి చేయాలన్నారు. విద్యార్థి ఏ రంగంలో రాణించాలన్నా మంచి నైపుణ్యత అవసరమన్నారు. పదిమందితో మాట్లాడటం, కమ్యూనికేషన్స్ స్కిల్స్ పెంపొందించుకోవడం,సబ్జెక్టు మీద అవగాహన పెంచుకోవడం అనేవి విద్యార్థి దశలో తప్పనిసరి అన్నారు. పేద విద్యార్థి విద్యను అభ్యసించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక మౌలిక సదుపాయాలను కల్పిస్తుంది అన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి సమాజాభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థి దశలోనే పోటీతత్వం పెరిగిందని ఆ దిశగా డిజిటల్ ఎడ్యుకేషన్ విధానంతో పాటు కంప్యూటర్ నాలెడ్జ్ కూడా నైపుణ్యతను సాధించాలన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు ఆదిరెడ్డి వాసు విద్యార్థిని విద్యార్థులతో క్లాస్ రూమ్ లో విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, పాఠ్యాంశాలు బోధన, టాయిలెట్స్, ప్లే గ్రౌండ్స్, టీచర్స్ బోధన విధానం, మధ్యాహ్న భోజనం, లైటింగ్,పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ సరఫరా వంటి అంశాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించి ఉపాధ్యాయులు సమస్యలున్న తన దృష్టికి తీసుకు వస్తే, ఆ సమస్యలను వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ ఉల్లంఘన రాజకీయం ఇంకెంత కాలం..!

- ప్రజాప్రతినిధులకు మానసిక క్షోభ తప్పడం లేదు
- పార్టీ అధికారంలో ఉన్నా ఈ తీరు మారడం లేదు
- ప్రజా ప్రయోజనం కోసం ఈ విలువల దిగజారుడు
- అంగన్వాడీలదీ అదే రాజకీయమా...! ఏమా ధైర్యం..?

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మనిషి సంఘ జీవి అని ప్రముఖ గ్రీకు పురాణ తత్వవేత్త అరిస్టాటిల్ చెప్పారన్నది ఎంత నిజమో ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ యంత్రాంగం, ప్రజాప్రతినిధ్య వ్యవస్థ రెండూ కూడా విడదీయ వీలుకాని కవల పిల్లలు వంటివి అన్నది కూడా అంతే నిజం. ప్రభుత్వ యంత్రాంగం, ప్రజా ప్రతినిధ్య వ్యవస్థ రెండూ కూడా పరస్పర పూరకాలు. ప్రభుత్వ యంత్రాంగం అనేది శాశ్వత వ్యవస్థ. కానీ ప్రజా ప్రాతినిధ్య వ్యవస్థ అనేది ప్రతీ ఐదేళ్లకూ ఓ సారి ప్రజల ఓట్లతో ఏర్పడే కాల పరిమితి వ్యవస్థ. ఇవి రెండూ కూడా ప్రజాస్వామ్యానికి రెండు కళ్ళు వంటివి. ఈ రెండు వ్యవస్థల ఏకైక లక్ష్యమూ భారత రాజ్యాంగం ప్రకారం ప్రజా శ్రేయస్సే గనుక శ్రేయో రాజ్యంలో వీటిని ఎంత మాత్రమూ వేరు చేసి చూడలేం. ప్రభుత్వ యంత్రాంగాన్ని గౌరవించడం అనేది ప్రజాప్రతినిధ్య వ్యవస్థ నైతిక విధి అయితే ప్రజా ప్రతినిధ్య వ్యవస్థను గౌరవించడం అనేది ప్రభుత్వ యంత్రాంగపు భారత రాజ్యాంగ విధి. అంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజాహిత కార్యక్రమాలను ప్రభుత్వ యంత్రాంగాలు నిర్వహిస్తూ ఉన్నప్పుడు ఆయా కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను విధిగా ఆహ్వానించి గౌరవించడం (ప్రోటోకాల్ ను పాటించడం) ప్రభుత్వ యంత్రాంగాల విధి. విద్యుక్త ధర్మం. అయితే మన రాజ్యాంగ, మన నైతిక విలువలకు అతీతంగా పాలనా ప్రభుత్వ యంత్రాంగంలో రాజకీయ విపరిణామాలు తరచుగా చోటు చేసుకుంటున్నాయి. ఈ విపరిణామాల్లో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ప్రజాహిత ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో ప్రజా ప్రతినిధులకు పోటోకాల్ పాటించక పోవడం లేదా ప్రోటోకాల్ ఉల్లంఘన. ప్రతిపక్ష పార్టీల్లోని కొందరు ప్రజా ప్రతినిధులకు అధికార పార్టీ అండదండలతో ప్రభుత్వ యంత్రాంగం ప్రోటోకాల్ ను పాటించకపోవడం ఒక ఎత్తు అయితే, అధికార పార్టీ ప్రభుత్వ కార్యక్రమాలకు అదే అధికార పార్టీలోని ప్రజా ప్రతినిధుల్లోని మరి కొందరకు ప్రభుత్వ యంత్రాంగం ప్రోటోకాల్ ను పాటించ కపోవడం మరొక ఎత్తు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనా సంవిధానంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కూడా ప్రోటోకాల్ ను పాటించక పోడం వెనుక మౌలిక లక్షణం ఒక్కటే. కిట్టని ప్రజాప్రతినిధులను ఆహ్వానించ కుండా అవమాన పరచడం. మానసికంగా క్షోభకు గురి చేయడం. పార్టీలకు, అధికారానికి, ప్రజలకు, రాజకీయాలకు దూరం చేయడమే. ప్రోటోకాల్ ఉల్లంఘనలో ప్రభుత్వ అధికారుల పాత్ర ప్రత్యక్షంగా ఉంటే వారిని పరోక్షంగా అలా ఆడించేదీ, శాసించేదే మాత్రం అధికారంలో ఉన్న పై ఏలికలే. ప్రోటోకాల్ గౌరవం దక్కని ప్రజా ప్రతినిధులకు అంతిమంగా పోయేది, వచ్చేదీ ఏమీ ఉండదు కానీ చట్టం, ఉన్నత అధికార యంత్రాంగం గట్టిగా తన పని తాను చేసుకుంటూ పోతే గనుక చిట్ట చివరకు బలి పశువులు అయ్యేది దిగువ స్థాయి ప్రభుత్వ ఉద్యోగులే అన్నది కాదనలేని సత్యం. 2019 - 2024 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనలో కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో విస్తుపోయే ప్రోటోకాల్ ఉల్లంఘనలు కొన్ని జరిగాయి. అధికార పార్టీ ప్రజాప్రతినిధులను కించ పరిచి, ఉక్కిరిబిక్కిరి చేసాయి. ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు నరసింహం (బుజ్జి), రౌతులపూడి మండల ప్రజా పరిషత్తు అధ్యక్షురాలు గంటిమళ్ళ రాజ్యలక్ష్మి, శంఖవరం మండలం గొంధికొత్తపల్లి సర్పంచ్ ఈగల విజయదుర్గ అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు అయినప్పటికీ వీరికి కొన్ని నెలల కాలం పాటు ప్రోటోకాల్ గౌరవం దక్కలేదు. వీరు వారి హక్కును కాపాడుకోవడానికి, యధావిధిగా పునరుద్ధరింప చేసుకోడానికి అధికార పార్టీ నేతల విధానాలకు నిరసనగా చేయగలిగి నదంతా చేసారు. చివరకు జిల్లా పరిపాలన అధికారి కోర్టును కూడా ఆశ్రయించారు. థమన నీతికి వ్యతిరేకంగా మీడియా ప్రపంచం కోడై కూసింది. ఏం ప్రయోజనం లేదు. వీరికి న్యాయం జరుగలేదు. ప్రోటోకాల్ ఉల్లంఘనకు పాల్పడిన ప్రభుత్వ అధికారుల తలలోని వెంట్రుక కూడా తెగి పడలేదు. ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో సముచిత గౌరవం దక్కక, ఆత్మాభిమానం చంపు కోలేక చివరకు సొంత పార్టీకి రాజీనామా చేసిన నరసింహం, రాజ్యలక్ష్మి ఇద్దరూ తమ మండలాధీశ




పదవులను అట్టే పెట్టుకుని, అప్పటి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలోకి చేరిపోయారు. 2024 జూన్ 12 న తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికారం చేపట్టడంతో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నాయకత్వంలో వీరికి సముచిత గౌరవం దక్కుతోంది. ఆగష్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం రోజున శంఖవరం మండలం మండపం పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కూనిశెట్టి మాణిక్యం భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సమయంలో ఆయన ప్రధాన రాజకీయ ప్రత్యర్థి, తెలుగు దేశం పార్టీ నేత నేతృత్వంలో 30 మంది ఎన్.డి.ఏ. పార్టీ శ్రేణులు పక్కా వ్యూహంతో వచ్చి గలాటాకు దిగి, గందరగోళం సృష్టించి పతాకాన్ని ప్రధాన ప్రత్యర్థి ఆవిష్కరించేసాడు. ఇంత జరిగినా సచివాలయం సిబ్బంది ఎవరూ కూడా ఉద్దేశ పూర్వకంగా ఫొటోలు గానీ, వీడియో గానీ తీయకుండా సాక్ష్యాన్ని సమాధి చేశారు. దీంతో తన ప్రోటోకాల్ కు ప్రైవేటు వ్యక్తులు భంగం కలిగించారని సర్పంచ్ అన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి కారుకొండ శ్రీనివాస్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పతాకాన్ని ఎవరు ఆవిష్కరించారో తాను చూడలేదంటూ అతి తెలివితో వాంగ్మూలం ఇచ్చి అధికార పార్టీ నుంచి తన స్కిన్ కాపాడు కున్నారు. ఇక్కడ ప్రభుత్వ ఉద్యోగుల నుంచి సర్పంచ్ కు ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగక పోయినప్పటికీ ఆత్మాభిమానాన్ని చంపుకున్న వారి నుంచి సర్పంచ్ కు ఏమాత్రం నైతిక మద్దతు లభించలేదు. ఇంతకన్న ఓ సర్పంచ్ కు బహిరంగ అగౌరం, ఘోరం ఇంకొకటి ఉంటుందా...? ఇది సద్దుమణిగింది అనుకుంటే ఓ వారం రోజుల్లోనే మరో దుర్ఘటన సచివాలయం భవనంపై అధికార తెలుగు దేశం పార్టీ జెండా ఒకటి కొన్ని పాటు రెపరెపలాడింది. జరిగిన నేరంపై అగంతకులపై పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. ఏ ప్రోటోకాల్ ప్రకారం పార్టీ జెండా రెపరెపలాడిందో ఎవరికీ అంతుపట్టని విషయమై సామాజిక మాధ్యమాల్లో చర్చోపచర్చలతో విస్తృత ప్రచారం జరిగింది. ఇక అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం నిర్వహణా సారధ్యంలోని శ్రీ సత్యదేవ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 16 ఏళ్ళ లోపు బాల, బాలికలకు 13 తేదీ నుంచి 15 వ తేదీ వరకూ వరుసగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ 2024 - 2025 పోటీల ఆహ్వాన పత్రికల్లో మాత్రం ప్రజాప్రతినిధుల పేర్లను ముద్రించి నప్పటికీ నిజానికి వారిలో కొందరిని ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానించ కుండానే శుక్రవారం క్రీడలు ప్రారంభం అయ్యాయి. వజ్రకూటం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మాసోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దీనికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ సకురు గుర్రాజును ఆహ్వానించ లేదు. ప్రోటోకాల్ ను ఉల్లంఘించి సర్పంచ్ ను అవమానిస్తూ ఆయనకు రాజ్యాంగ బద్ధ హక్కుకు భంగం కలిగించారు. పైగా మాజీ సర్పంచ్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి సుభాష్ ను ఆహ్వానించి గౌరవించారు. దీనిపై ఎవరికీ ఏ అభ్యంతరం, ఆక్షేపణా లేదు. కానీ పాల పిండి ప్యాకెట్లు, పాలు ప్యాకెట్లు, కోడిగుడ్లు వంటి అంగన్వాడీ సరకులను బహిరంగ మార్కెట్లో అమ్ముకుంటూ ఉన్నారని మండల ప్రజా పరిషత్తు ప్రతీ త్రైమాసిక సర్వసభ్య సమావేశాల్లో ప్రజాప్రతినిధుల నుంచి బహిరంగ ఆరోపణలను ఎదుర్కొంటున్న అంగన్వాడీలు సైతం ప్రోటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడడం వెనుక ఏ రాజకీయం, ఏ ధైర్యం ఉందో లోగుట్టు పెరుమాళ్ళ కెరుక. ..!?

## కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రికి సన్మానం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ఉక్కు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ కుటుంబ సమేతంగా అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన సందర్భంగా వారికి స్వాగతం పలికిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు వారిని ఘనంగా సాలువాతో సన్మానించిన అమలాపురం శాసన సభ్యులు ఐతాబత్తుల ఆనందరావు కేంద్ర మంత్రి ఈరోజు ఉదయం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయంలో చండీ యోగం అభిషేకం కుటుంబ సమేతంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆర్ వి నాయుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలూరు సత్యానందం పి గన్నవరం అసెంబ్లీ కన్వీనర్ చికురుమల్లి వెంకటేశ్వరరావు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు దూరి రాజేష్ యు మోర్చా జిల్లా అధ్యక్షుడు కొండేటి ఎస్ఆర్ గౌడ్ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాసిన పనింద్ర మెడికల్ సెల్ జిల్లా కన్వీనర్ కాళ్లకూరు గోపికృష్ణ అమలాపురం అసెంబ్లీ కో కన్వీనర్ అడప శ్రీను బిజెపి జిల్లా కోశాధికారి గ్రంధి నానాజీ యనమదల వెంకటరమణ టీ కొత్తపల్లి మండల బిజెపి అధ్యక్షులు కే శ్రీను. శ్రీరామచంద్రమూర్తి రాష్ట్ర మత్య శాఖ సెల్ నాయకులు ఓలేటి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రులలో భాగంగా శ్రీ రామ యూత్ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన



**మామిడికుదురు, విశ్వం వాయిస్ న్యూస్ :** తాటిపాక గ్రామం లో గల బతాణిల సుబ్బయ్య కోట్టు ఎదురుగా గల సందులో శ్రీ రామ యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు ఘనంగా అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా 8 వ రోజు ఉదయం 11 గంటల నుంచి భారీ అన్నసమారాధన నిర్వహించారు ఈ అన్న సమారాధనలో సుమారు 4000 మంది భక్తులు పాల్గొని స్వామి వారి అన్న ప్రసదాలను స్వీకరించరు. శ్రీ రామ యూత్ ఆధ్వర్యంలో మహిళా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండ ప్రత్యేక కౌంటర్ లు ఏర్పాటు చేసి అన్న ప్రసదాలను అందించారు. అనంతరం స్వామి వారి లడ్డు వేలం పాట నిర్వహించారు..

## ఘనంగా హిందీ దివస్ వేడుకలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక లలితానగర్ బి.వి.ఎం స్కూల్‌లో హిందీ దివస్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థి, విద్యార్థినులకు హిందీ భాష పట్ల అభిరుచి, ఆవశ్యకత గురించి తెలుపటానికి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.అందులో భాగంగా వ్యాసరచన పోటీలు, పాటలు, నాటకం మొదలగు పోటీలు నిర్వహించి, ఈ నెల 19న వారికి బహుమతులు అందజేస్తామని పాఠశాల యజమాన్యం తెలిపారు. దేశ భాష అయిన హిందీ పట్ల మక్కువను ప్రజలకు, పిల్లలకు తెలియజేసామని,బి.వి.ఎం పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, ఉపాద్యాయులు, యాజమాన్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారిపై రైతులకు అవగాహన

**ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామం నందు మండల వ్యవసాయ అధికారి, ఏలేశ్వరం వారి అధ్యక్షతన ఎనిమిదవ వారం పొలంబడి శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డ్రోన్ టెక్నాలజీ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతోంది అని రైతులకు తెలిపారు. ద్రవరూప ఎరువులు (నానో యూరియా, నానో డి ఎ పి),పురుగు మందులు పిచికారీ చాలా సులభతరంగా చేయవచ్చని ఈ టెక్నాలజీ రైతులకు చాలా ప్రయోజనకారిగా ఉంది అని తెలిపారు. రానున్న రోజుల్లో చిన్నపాటి డ్రోన్లను రైతులకు అందుబాటులోకి తెచ్చేలా కృషి జరుగుతోందని మండల వ్యవసాయ అధికారిని బి జ్యోతి తెలిపారు.భవిష్యత్తులో కూలీల కొరత, ఖర్చులు పెరగడంను డ్రోన్ల ద్వారా మందులు పిచికారీ చేయడం ద్వారా భర్తీ చేయవచ్చని తెలిపారు. డ్రోన్ ద్వారా ఒక ఎకరం పిచికారీ చేయడానికి 5 నుండి 9 నిముషాలు సమయం పడుతుందని ఒక రోజులో 80-100 ఎకరాలు పిచికారీ చేయవచ్చని తెలిపారు.డ్రోన్ ను వాడటం ద్వారా ఒక ఎకరానికి కేవలం 400 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది అని సమయం కూడా ఆదా అవుతుంది అని తెలిపారు. సాధారణ పద్ధతిలో చేసే మందుల పిచికారిలో మానవుని పై విష ప్రభావం అధికం అని ఈ డ్రోన్ ద్వారా పిచికారి చేయడం వల్ల చాలావరకు రసాయన మందుల విష ప్రభావాన్ని తగ్గించి ఆరోగ్యం కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఒక ఎకరం పిచికారికి కేవలం 10-12 లీటర్ల నీరు మాత్రమే వాడటం జరుగుతుంది అని తెలిపారు.ఈ డ్రోన్ సాంకేతికతను ప్రతీ రైతు వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు, గ్రామ నాయకులు ధనేకుల వీరభద్రరావు, ఎక్స్ ఎంపీటీసీ, సంగన ప్రభూజి, చిలకమర్తి ఆదినారాయణ, అత్తి సాంబశివ, అల్లం బ్రహ్మం, వార్డు మెంబర్ చిక్కాల నాని, పొలంబడి కొలాబరేటర్ గోగుల లక్ష్మినారాయణ, గ్రామ పెద్దలు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ, ఉద్యానవన సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## బిగ్‌బాస్ షోలో ఉన్న సినీ హీరో ఆదిత్య ఓంను గెలిపిద్దాం

- మిస్డ్ కాల్‌తో తనకు మద్దతు తెలుపుదాం
- లక్ష్మీపురం గ్రామంలో గ్రామస్తుల ర్యాలీ




**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** స్టార్ మా ఛానల్‌లో ప్రసారమవుతున్న " బిగ్ బాస్ షో " లో పాల్గొన్న సేవా దృక్పథం కలిగిన సినీ నటుడు ఆదిత్య ఓం ను గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గ్రామస్తులు , తన అభిమానులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాల హృదయం కలిగిన సినీ నటుడు ఆదిత్య ఓం తెలంగాణ రాష్ట్రం దుమ్ముగూడెం మండలం కొత్తపల్లి పంచాయతీ , కోయ నర్సాపురం పంచాయతీ , మారాయిగూడెం పంచాయతీలోని గ్రామాలను దత్తత తీసుకున్నారని అన్నారు. ఆయా గ్రామాల్లో గత పది సంవత్సరాలుగా ఆయన ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని పేర్కొన్నారు. అంబులెన్స్ సౌకర్యం , గ్రంథాలయం ఏర్పాటు చేశారని , పండ్ల మొక్కలు పంపిణీ , పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేశారని , పేదవాళ్లకు దుప్పట్లు పంపిణీ చేశారని తెలిపారు. ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు మన ఆదివాసి గ్రామీణ ప్రాంతాలలో చేసి మనందరికీ ఆత్మీయ బంధువైన నటుడు ఆదిత్య ఓం " బిగ్ బాస్ " షో కి వెళ్లారని , తను ఈ షో లో గెలిస్తే మన గ్రామాలలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తారని , వారిని మన మారుమూల గ్రామానికి పరిచయం చేసిన మన బంధువు చెరుపల్లి గ్రామస్తులు పాకలపాటి విజయవర్మ వల్లే మనకి నటుడు ఆదిత్య ఓం పరిచయం అయ్యారని అన్నారు. వారి సేవల్లో భాగంగా ఆయన గతంలో అందించిన అంబులెన్స్ సౌకర్యం లక్ష్మీపురం పంచాయతీలో కూడా కొంతమంది అవసరాలు తీర్చింది కనుక అంత సేవా దృక్పథం కలిగిన వ్యక్తిని గెలిపించాలని లక్ష్మీపురం గ్రామంలో తనకు మద్దతుగా ర్యాలీ నిర్వహించినట్టు తెలిపారు. లక్ష్మీపురం పంచాయితీ పరిధి ప్రజలంతా ఆదిత్య ఓంను "బిగ్ బాస్" షోలో గెలిపించాలని , మన గ్రామాలలో కూడా ఆయన సేవలు అవసరమని , కాబట్టి 7997983720 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి ప్రతీ ఒక్కరూ తమ ఓటు ద్వారా మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కణితి మధు , యు సింగయ్య , రమణ , పెనుబల్లి సీతయ్య , చెల్లెమ్మ , సూరమ్మ , అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

## ఈ వికలాంగుల పట్ల కాస్త కనికరం చూపరూ...!

- వీల్ చైర్ బ్యాటరీ బండ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వికలాంగులు
- దాతృత్వం గల దాతలు కోసం ఎదురుచూపులు
- యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి



**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** వికలాంగులుగా జీవిస్తున్న ముగ్గురు మహిళల పట్ల దాతృత్వం గల దాతలు కాస్త ముందుకు వచ్చి సహకరించాలని భద్రాచలం పట్టణానికి చెందిన పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే భద్రాచలం పట్టణంలోని లంబాడి కాలనీకి చెందిన కొప్పుల స్వరూప , ఏఎంసీ కాలనీకి చెందిన తాళ్లప్రగడ శేషు కుమారి , కెసిఆర్ కాలనీ డబుల్ బెడ్ రూంకు చెందిన నల్లపోతుల రాణి అని ఈ ముగ్గురు మహిళలు వికలాంగులుగా జీవిస్తున్నారు. వీరికి బ్యాటరీతో నడిచే వీల్ చైర్ బండి లేకపోవడంతో నడిచేందుకు చాలా ఇబ్బంది పడుతున్నారు. మానవతా దృక్పథం కలిగిన దాతలు ఎవరైనా ఈ ముగ్గురు వికలాంగులకు వీల్ చైర్ బ్యాటరీ బండ్లు ఇప్పించి ఆదుకోవాలని కోరుతున్నట్టు పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి సభ్యులు తెలిపారు. ఒక్కొక్క వీల్ చైర్ బ్యాటరీ బండి ఖరీదు సుమారు రూ.10 వేలు నుండి రూ.15 వేలు ఉంటుందని , రెక్కల కష్టంతో పెన్షన్ మీద బ్రతికే వీరు వీల్ చైర్ బ్యాటరీ బండ్లు కొనుక్కునే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. పేద కుటుంబాలకు చెందిన వీరిని ఆదుకునే మనసున్న దాతలు సహృదయంతో బ్యాటరీ బండ్లను ఇప్పించాలనుకుంటే పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి , 8886530917 నెంబర్ లో సంప్రదించాలని అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## క్రెడాయ్ హోమ్ ఎక్స్పోను సందర్శించిన నగరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి, నగర జనసేన ఇంచార్జ్ అనుశ్రీ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శనివారం స్థానిక చెరుకూరి కన్వెన్షన్ హాల్ వద్ద క్రెడాయ్ వారి ఆధ్వర్యంలో హోమ్ ఎక్స్పో అసోసియేషన్ నిర్వహిస్తున్నా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, జనసేన పార్టీ రాజమహేంద్రవారం ఇంచార్జ్ అనుశ్రీ సత్యనారాయణ హాజరై ప్రతి ఒక్క స్టాల్స్‌ని సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుత్తుల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నల్లంశెట్టి వీరబాబు, వాసు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

## 'ఉక్కు' ఉసురు తీస్తారా?

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలోని బ్లాస్ట్ ఫర్నేస్-3 ను గురువారంనాడు మూసివేయడం 'ఉక్కు' ఊపిరి తీసే కుట్రగా స్పష్టమవుతోంది. గడచిన మార్చి నెలలోనే బ్లాస్ట్ ఫర్నేస్-1ను మూసివేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు కోకింగ్ కోల్ కొరతగా ఉందనీ, వర్కింగ్ క్యాపిటల్ సమస్య ఉందన్న సాకుతో మరో ఫర్నేస్ మూసేయడం కుట్ర పూరితమే! కేవలం ఒక్క ఫర్నేస్ మాత్రమే ప్రస్తుతం పని చేస్తోంది. అది కూడా ఎన్ని రోజులు నడుస్తుందో చెప్పలేని పరిస్థితి. ప్రస్తుతం ఉన్న కోకింగ్ కోల్ నిల్వలు ఐదారు రోజులకు మాత్రమే సరిపోతాయనీ, కొత్తగా సరుకు రానట్లయితే ఆ ఫర్నేస్ కూడా మూసేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని కార్మికులు బెంగటిల్లుతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంటు 1982లో ఉత్పత్తి ప్రారంభించిన తరువాత ఎన్నడూ ఇలాంటి దుస్థితి తలెత్తలేదు. ప్రతి రోజూ మూడు ఫర్నేస్‌ల నుండి 20 వేల టన్నుల లిక్విడ్ స్టీల్ ఉత్పత్తికి 14 వేల టన్నుల కోకింగ్ కోల్ అవసరమనీ, సాధారణంగా 45 రోజులకు సరిపడా అంటే సుమారు 6.3 లక్షల టన్నులు నిల్వ చేసుకోవాలనీ అధికారులంటున్నారు. అలాంటిది ప్రస్తుతం 20 వేల టన్నుల కోకింగ్ కోల్ ఉన్నందున ఒక్కొక్కటిగా ఫర్నేస్‌లను మూసివేస్తున్నారు. మరోవైపున అదానీ యాజమాన్యంలోని గంగవరం పోర్టు కూడా స్టీల్ ప్లాంట్ ఎగుమతి దిగుమతుల్లో కిరికిరి పెట్టి మరిన్ని ఇబ్బందులకు కారణమవుతోంది. ఇటీవల రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు మాత్రమే చాలా పరిమితమైన పరిమాణంలో ముడి సరుకును రవాణా చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్రభుత్వ వాటాలు అమ్మేసి ప్రైవేటుకు అప్పగిస్తామని కేంద్ర ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ శాఖ (దీపమ్) కార్యదర్శి ప్రకటన వెలువడినప్పటి నుండి గడచిన మూడున్నరేళ్లకు పైగా ఉక్కు కార్మికులు నిలకడగా పోరాటం చేస్తున్నారు. విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలతోబాటు యావత్ రాష్ట్రంలోనూ వివిధ రూపాల్లో ఆందోళనలు జరిగాయి. సరిగ్గా రెండు నెలల క్రితం విశాఖ విచ్చేసిన కేంద్ర ఉక్కు శాఖామాత్యులు హెచ్‌డి కుమారస్వామి ప్లాంటు ప్రైవేటీకరణ జరగబోదని ఒకవైపున అంటూనే ప్రధాని అనుమతి లేనిదే ఆ మాట చెప్పే పూర్తి అధికారం తనకు లేదంటూ అశ్వత్థామ హత: కుంజర: అన్న రీతిలో మాట్లాడి వెళ్లారు. ఈ రెండు నెలల్లో ప్లాంటు పురోభివృద్ధికి చర్యలు లేవు సరికదా ఉద్యోగులు, కార్మికుల జీతాలు చెల్లింపునకు కూడా ఇబ్బందులు పెడుతున్నారు. ఉత్పత్తిని కునారిల్లజేస్తున్నారు. ఉక్కు ప్రైవేటీకరణ ప్రతిపాదనకు నిరసనగా ఈ నెల పదో తేదీన రాష్ట్ర వ్యాపిత ధర్నాల్లో కార్మిక వర్గానికి తోడుగా రైతులు, వ్యవసాయ కార్మికులు కూడా పాల్గొన్నారు. ఇలా విశాఖతోపాటు రాష్ట్రంలోనూ ఆందోళనలు సాగుతున్న నేపథ్యంలో ప్లాంటు ప్రైవేటీకరణకు పాలకులు సాహసించలేక ముడి సరుకు చాలదనీ, వర్కింగ్ క్యాపిటల్ లేదనీ సాకులు చెప్పి ఉక్కు కర్మాగారం ఉసురు తియ్యాలని చూస్తున్నారు. అలా అయితే ప్రైవేటుకు ఇవ్వడం తేలికవుతుందని కార్పొరేట్- మతతత్వ కూటమి సర్కారు ఎత్తుగడలా ఉంది. కేంద్ర ప్రభుత్వ కుట్రలను వమ్ముచేసి అశేష త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడం రాష్ట్ర ప్రజల ముందున్న తక్షణ కర్తవ్యం. అది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత కూడా! విశాఖ ఉక్కు మూడు ఫర్నేసులూ పని చేసేలా తగినంత కోకింగ్ కోల్ కేటాయింపులు సాధించాలి. దీర్ఘ కాలంగా పెండింగ్‌లోనున్న, ప్లాంటు మనుగడకు కీలకమైన సొంత ముడి ఇనుము గనులను కేటాయింపజేయాలి. ఉద్యోగులు, కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించడంతో సహా వర్కింగ్ క్యాపిటల్ తదితర సమస్యలనూ పరిష్కరించాలి. కేంద్రంలో టిడిపి మద్దతుపైనే ఆధారపడి ఎన్‌డిఎ సర్కారు మనుగడ సాగుతున్నందున దానిపై ఒత్తిడి తెచ్చి ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరింపజేయడం తెలుగుదేశం పార్టీ విద్యుక్త ధర్మం. రాష్ట్ర ప్రభుత్వం, ప్రధానంగా ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించడం అవసరం. కార్మికోద్యమాలు, ప్రజల సంఘీభావాలు మాత్రమే ప్రభుత్వాలపై ఒత్తిడి నిర్మించగలవు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(3 పేజీ తరువాయి)

## టార్గెట్ జగన్

విమర్శలు గుప్పిస్తున్నారు. బుడమేరు వరదకు-అన్నమయ్య డ్యామ్(కడప)కు ముడి పెట్టి మాట్లాడుతున్నారు. మరి ఇలా.. అన్నింటికీ జగన్ టార్గెట్ కావడానికి రీజనేంటి? అనేది ఆసక్తిగా మారింది. ఆయనకు పట్టుమని ఉన్నది 11 మంది ఎమ్మెల్యేలు. నలు గురు ఎంపీలు మాత్రమే. మరి అంతగా జగన్‌ను ఎందుకు టార్గెట్ చేస్తున్నారనేది ప్రశ్న. ఎందుకంటే.. జగన్ రాజకీయంగా ఓడిపోయినా.. ఆయనకు ప్రజల్లో నలభై శాతం మేరకు ఆదరణ ఉంది. అంత భారీ వ్యతిరేకతలోనూ వైసీపీకి నలభై శాతం ఓటు బ్యాంకు దక్కింది. ఇదే.. కూటమిని కలవరపాటుకు గురి చేస్తోంది. ఈ పరిణామాలతోనే జగన్ చెప్పింది.. జనాలు నమ్మే అవకాశం ఉంటుందన్న ఆలోచనతోనే చంద్రబాబు వ్యూహాత్మకంగా జగన్‌ను టార్గెట్ చేసుకున్నారు. రాష్ట్రంలో ప్రత్యర్థి అంటూ .. ఎవరైనా ఉంటే అది జగనే.. అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ కారణంగానే టార్గెట్ జగన్ మంత్రాన్ని చంద్రబాబు నూరిపోస్తున్నారు. అయితే.. ఇక్కడ కీలకమైన అంశం ఏంటంటే.. పదే పదే జగన్‌ను టార్గెట్ చేస్తే.. ఆ నెగిటివ్ ప్రచారం కాస్తా.. పాజిటివ్‌గా మారే అవకాశం ఉంది!!

## కారణాలేంటి ?

బాబు అన్ని చోట్లా పర్యటిస్తున్నారు. దాంతో పవన్ తన పని ఏమిటో అన్నట్లుగానే ఉన్నారని అంటున్నారు. ఇపుడు చూస్తే ఆయన ప్రభుత్వం కేటాయించిన క్యాంప్ ఆఫీసుని కూడా కాదనుకుని తాను సొంతంగా మంగళగిరిలో నిర్మించుకున్న క్యాంప్ ఆఫీసులోనే సమీక్షలు చేస్తున్నారు. దీని మీదనే కూటమిలో చర్చ సాగుతోంది. పవన్ నిర్ణయం వెనక కారణాలు ఏమై ఉంటాయి అని కూడా ఆలోచిస్తున్నారు అంటున్నారు. నిజానికి చూస్తే ప్రభుత్వ పరంగా దుబారా వద్దు అనే పవన్ అనుకుంటున్నారు. అలా ఆలోచించిన మీదటనే ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి లేఖ రాశారు అని అంటున్నారు. ఒక విధంగా చూస్తే ఇది మంచి నిర్ణయమే. ప్రభుత్వం ఆ భవనాన్ని వేరే విధంగా వాడుకోవచ్చు. అలా సర్కార్ కి ఆయన ఆదా చేశారు అని అంటున్నారు. అదే సమయంలో ఆయన తీసుకున్న ఈ నిర్ణయం మీద భిన్నమైన చర్చ కూడా సాగుతోనంది. పవన్ ఈ భవనం అప్పగించడం కూటమిలో కీలక మిత్ర పక్షంగా ఉన్న జనసేన తీరు పంథా మీద కూడా బయట వేరే రకంగా ఆలోచించేందుకు ఆస్కారం ఇస్తుందని అంటున్నారు. ఉన్నట్టుండి ఆ భవనాన్ని ప్రభుత్వానికి అప్పగించడం ఆసక్తికరంగా మారింది. ఈ భవనానికి వాస్తుపరమైన ఇబ్బందులు ఉన్నాయా అనే చర్చ జరుగుతోంది. ఏది ఏమైనా ఉప ముఖ్యమంత్రిగా పవన్ తన బాధ్యతలను తానుగా నిర్వర్తిస్తున్నారు అని అంటున్నారు. అదే సమయంలో ఆయన సైలెంట్ గానే ఉంటూ ప్రభుత్వంలో తన పాత్రను ఎంత మేరకు అంటే అంత మేరకే అన్నట్లుగా ఉంటున్నారు అని కూడా చెబుతున్నారు. మొత్తం మీద పవన్ నిర్ణయం మాత్రం రకరకాలైన ఊహాగానాలకు తెర తీస్తోంది.

## తిరుచానూరులో పవిత్రోత్సవాలు

ఆచరిస్తారు. శ్రీ మహావిష్ణువు అనంతకోటి రూపాలలో కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి వారికి ఎంత ప్రాశస్త్యం ఉందో అదేవిధంగా శయన మూర్తిగా శ్రీ అనంత పద్మనాభస్వామికి అంతే వైశిష్ట్యం ఉంది. ప్రతి ఏటా ఈ పర్వదినాన దేశవ్యాప్తంగా ఉన్న 108 శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రాలలో అనంత పద్మనాభ వ్రతం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. తిరుమల 108 శ్రీ వైష్ణవ దివ్య దేశాలలో ప్రధానమైనది కావడంతో అనంత పద్మనాభ వ్రతాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహించారు. తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలలో చివరి రోజున, వైకుంఠ ద్వాదశి, రథసప్తమి, ఆనంత పద్మనాభవ్రతం పర్వదినాలలో మాత్రమే చక్రస్నానం నిర్వహిస్తారు.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పవిత్రోత్సవాలు

తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో సెప్టెంబరు 16వ తేదీ నుంచి 18వ తేదీ వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఈ ఉత్సవాలకు సెప్టెంబరు 15వ తేదీ సాయంత్రం విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం,సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణం జరుగనుంది.ఆలయంలో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక దోషాలు జరుగుతుంటాయి. ఇలాంటి వాటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ పవిత్రోత్సవాలలో ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సెప్టెంబరు 16వ తేదీన పవిత్రప్రతిష్ఠ, సెప్టెంబరు 17న పవిత్ర సమర్పణ, సెప్టెంబరు 18న పూర్ణాహుతి కార్యక్రమాలు జరుగనున్నాయి. రూ.75 చెల్లించి గృహస్తులు (ఒకరికి ఒక రోజు) ఈ పవిత్రోత్సవాల ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు రెండు లడ్డూలు, రెండు వడలు బహుమానంగా అందజేస్తారు. పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబరు15వ తేదీన అంకురార్పణ సందర్భంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, సెప్టెంబరు 16వ తేదీ అష్టదళ పాద పద్మారాధన సేవలను రద్దు చేశారు. ఆదేవిధంగా సెప్టెంబరు16వ తేదీ, 17వ తేదీ, 18వ తేదీలలో కల్యాణోత్సవం, బ్రేక్ దర్శనం, వేద ఆశీర్వచనం, కుంకుమార్చన, ఊంజల్‌సేవను టీటీడీ రద్దు చేసింది.

## రాజీనామా రాగం

చాలా కాలంగా నిరసనలు చేస్తున్నారు. ఈ ఘటన ఆగస్ట్ 9 న జరిగింది. నాటి నుంచి నేటి వరకూ మమత ప్రభుత్వాన్ని ఈ ఆందోళనలు గుక్క తిప్పుకోనీయడం లేదు. జూనియర్ డాక్టర్లు తాము చేస్తున్న ఆందోళన విరమించాలని చర్చలకు రావాలని మమతా బెనర్జీ సీఎం హోదాలో ఇచ్చిన పిలుపును సైతం వారు పట్టించుకోవడం లేదు. వరసగా మూడో రోజు కూడా ముఖ్యమంత్రి చర్చలకు సిద్ధంగా ఉన్నా అవతల వైపు నుంచి వైద్య సంఘాల నుంచి ప్రతినిధులు ఎవరూ హాజరు కాకుండా షాక్ ఇచ్చారు. దాంతో వైద్యులతో చర్చలు జరపడంలో మమత ప్రభుత్వం విఫలం చెందింది అని అంటున్నారు. అదే సమయంలో పశ్చిమ బెంగాల్ లో చీకటి అంతా ఉందని జూనియర్ డాక్టర్లు పేర్కొనడం విశేషం. ఈ మేరకు వారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి, ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు.

## నీకు 15 వేలు... నీకు 18 వేలు...

స్కీంలో జగన్ ఇచ్చిన దాని కంటే రెట్టింపు నిధులు పెట్టి మరీ కర పత్రాలు ఇంటింటికీ పంపిణీ చేశారు. తీరా టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. నాలుగు నెలలు సమయం కూడా అవుతోంది. దాంతో ప్రభుత్వం హామీలు ఏవీ నెరవేర్చలేదు. ఇక విపక్ష నేత జగన్ అయితే చంద్రబాబుని పట్టుకుని నీకు పదిహేను నీకు పద్దెనిమిది వేలు అని ఇంటింటికీ బాబు హామీ ఇచ్చాడా లేదా అని గట్టిగానే గుచ్చుతున్నారు. పైగా ఆయన పిఠాపురం పర్యటనలో చంద్రబాబుని పూర్తిగా ఇమిటేట్ చేసి మరీ సెన్సేషన్ క్రియేట్ చేశారు. దాంతో ఇపుడు అదే సోషల్ మీడియాలో తెగ రచ్చ చొస్తోంది. నీకు 15, నీకు 18 అంటూ ఫేస్ బుక్ నుంచి వాట్సప్ ఇన్స్టా గ్రాం, ట్విట్టర్ ఇతర సామాజిక మాధ్యమాలలో హోరెత్తుతోంది. ఫేస్ బుక్ లో షాట్స్ చూసినా లేక ఇన్స్టా రీల్స్ చూసినా ఇదే పంచాయతీగా కనిపిస్తోంది. ఇవే వీడియోలు తెగ వైరల్ అవుతున్నాయి. వీటిని ఎఫ్ బీ తో పాటు ఇన్స్టా గ్రామ్ వాళ్ళు కూడా ప్రమోట్ చేస్తున్నారని అంటున్నారు. ఎందుకంటే ఇవి బాగా పోతున్నాయని అంటున్నారు. జనాల్లో వీటికి రీచింగ్ బాగా ఉందని అంటున్నారు. దీంతో టీడీపీ కూటమికి సెగలూ పొగలూ కమ్ముతున్నాయి. ఇంత పెద్ద ఎత్తున వైరల్ కావడం అంటే కూటమికి చేటే అని కూడా అంటున్నారు. దాంతో టీడీపీ వారు అవి రాకుండా చేయాలని ఎంత చూసినా వాటిని కంట్రోల్ చేయడం కష్టసాధ్యమే అవుతోంది అని అంటున్నారు.

## హైడ్రాను రద్దు చేయాలని

తొలగిస్తోంది. హైడ్రా పనితీరును అందరూ మెచ్చుకుంటూ.. స్వాగతిస్తున్నారు. చాలా వరకు జిల్లాల నుంచి కూడా తమ పరిధిలో ఏర్పాటు చేయాలని కోరారు. అయితే.. కొందరి నుంచి విమర్శలు సైతం వినిపిస్తున్నాయి. ఇప్పుడు అక్రమ నిర్మాణాలంటూ చెబుతూ హైడ్రా కూల్చివేస్తోందని.. మరి అప్పుడు అధికారులు వాటికి ఎలా అనుమతులు ఇచ్చారంటూ బాధితులు నిలదీస్తున్నారు. అక్రమమే అయినప్పుడు పన్నులు ఎందుకు కట్టించుకున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులు అనుమతులు ఇస్తేనే తాము నిర్మాణాలు చేపట్టామని.. అప్పుడు లేని అభ్యంతరాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో హైడ్రాను రద్దు చేయాలంటూ తాజాగా తెలంగాణలో పిటిషన్ దాఖలు కావడం ఇప్పుడు చర్చకు దారితీసింది.

## అడ్డుకట్ట పడేనా ?

ప్రాంతాల్లోని స్టాక్ పాయింట్లలో ఉన్న ఇసుకను తరలించడానికి కొంతమేర లోడింగ్ నిమిత్తం చార్జీలు వసూలు చేయడానికి స్థానిక రెవెన్యూ అధికారుల సహకారంతో మైనింగ్ శాఖకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో ఇసుకను ఆంధ్రాలోని గృహ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలి. అయితే తెలంగాణ ప్రాంతానికి చెందిన కొందరు ముఠాగా ఏర్పడి తెలంగాణ సరిహద్దు భద్రాచలం పట్టణం ఆంధ్ర సరిహద్దుకు దగ్గరగా ఆనుకొని ఉండటంతో యదేచ్ఛగా ఎటపాక మండలంలోని గుండాల స్టాక్ పాయింట్ 1 నుండి ట్రాక్టర్లు , టిప్పర్ల ద్వారా ఇసుకను లోడింగ్ చేసుకొని ఆంధ్ర శివారులో డంపు చేసి పగలు రాత్రి తేడా లేకుండా తెలంగాణ ప్రాంతానికి రవాణా చేసి అన్లోడ్ చేస్తున్నట్లుగా , పైసలు బాగానే దండుకుంటున్నట్లుగా విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. అసలు ఈ తంతులో గృహ అవసరాలకు ఇసుక కావలసిన లబ్ధిదారుడు తన ఆధార్ కార్డు నకలు స్థానిక సచివాలయంలో అందజేసి లోడింగ్ చార్జీలు చెల్లించి ఇసుక తీసుకువెళ్లడానికి మాత్రమే ప్రభుత్వం అనుమతించింది. కానీ ఇందుకు భిన్నంగా గుండాల ఇసుక స్టాక్ పాయింట్ 1 నుండి ఇసుక రవాణా జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఆధార్ కార్డ్ ఆంధ్ర ప్రాంతానికి చెందిన లబ్ధిదారునిది. ఇసుక తరలించేది మాత్రం సరిహద్దున గల తెలంగాణ భద్రాచలం పట్టణానికి. అదేమంటే పట్టించుకునే నాధుడే కరువయ్యారు. మరి ఇంత జరుగుతున్నా అధికార పార్టీకి చెందిన తెలుగు తమ్ముళ్లు గానీ , సంబంధిత అధికారులు గాని పట్టినట్టు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల కొందరు తెలుగు తమ్ముళ్లు స్టాక్ పాయింట్ వద్ద జరుగుతున్న తంతును బాహాటంగా పలు వాట్సాప్ గ్రూపులో పోస్టులు పెట్టినప్పటికీ సంబంధిత అధికారులు తెలంగాణకు తరలిస్తున్న ఇసుకను ఆపే ప్రయత్నాలు చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని మండల ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన లబ్ధిదారుడు స్టాక్ పాయింట్ వద్ద ఇసుకను తన వాహనంలో లోడ్ చేసుకొని తన ఇంటి దగ్గరే అన్లోడ్ చేసుకునే విధంగా అధికారులు పరిశీలన చేయాల్సి ఉంది. కానీ ఇక్కడ అలా జరగడం లేదు. సదరు లబ్ధిదారునికి అసలు ఇసుక అవసరం ఉందా లేదా..? ఈ క్రమంలో గృహ నిర్మాణదారుడు స్టాక్ పాయింట్ వద్దకు రాకుండా తన ఆధార్ కార్డు జిరాక్స్ మాత్రమే పంపిస్తున్న క్రమంలో ఇసుకను ఎవరు తీసుకెళ్తున్నారో , ఎక్కడ అన్లోడ్ చేస్తున్నారో...? కూడా తనకు తెలియని పరిస్థితి నెలకొని ఉంది. ఏది ఏమైనా ఆంధ్రాలోని ఉచిత ఇసుకను తెలంగాణ ప్రాంతానికి చెందిన కొందరు ఆంధ్రా శివారులో డంపు చేసి తెలంగాణకు తరలిస్తున్నారన్నది జగమెరిగిన సత్యం. దీనిపై సరిహద్దుల్లో గట్టి నిఘా ఉంచితే ఈ విషయం ఇట్టే తెలిసిపోతుంది. అసలు ఇందులో ప్రమేయం ఉన్న అధికారులు ఎవరో కూడా గుర్తించాల్సి ఉంది. ఉన్నత స్థాయి అధికారులకు తెలియకుండా కిందిస్థాయిలోని సిబ్బంది ఇసుక మాఫియాకు సహకరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా తెలంగాణ సరిహద్దుల్లో నిఘా ఉంచితే మాత్రం ఇట్టే ఇసుక దొంగలు దొరికిపోవడం ఖాయం. ఇకనైనా అధికారులు ఆ దిశగా పటిష్టమైన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

## కీలక వ్యాఖ్యలు

అక్కడే ఉద్యోగాలు చేసుకుంటున్నారు. అయితే.. గత మూడు రోజులుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి.. అదే పార్టీకి చెందిన శేరిలింగంపల్లికి చెందిన అరికెపూడి గాంధీపై చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఆయన తన మాటలతో మరోసారి తెలంగాణ-ఆంధ్రా వాదాన్ని తెరమీదకు తీసుకొచ్చారు. కౌశిక్ వ్యాఖ్యలపై ఓ వైపు రాష్ట్రవ్యాప్తంగా చర్చ సాగుతున్నా.. ఆయన వ్యాఖ్యలను సమర్థించే వారి కంటే విమర్శిస్తున్న వారే ఎక్కువగా కనిపిస్తున్నారని తెలుస్తోంది. బీఆర్ఎస్‌కు హైదరాబాద్‌లోని ఆంధ్రా సెటిలర్స్ అండగా నిలిచిన విషయాన్ని కౌశిక్ మరిచిపోయి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారా అని మండిపడుతున్నారు. అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన కేటీఆర్.. వచ్చీరాగానే వెంటనే కౌశిక్ రెడ్డి ఇంటికి వచ్చాడు. ఆయనను పరామర్శించిన తరువాత మీడియాతో మాట్లాడారు. అయితే.. ఆయన మాటల్లో కౌశిక్ వ్యాఖ్యలకు దిద్దుబాటు చర్యలకు దిగినట్లుగా తెలుస్తోంది.

## స్టీల్ ప్లాంట్ సమస్య

ఎంపీ శ్రీభరత్‌తో పాటు గాజువాక ఎమ్మెల్యే, ఏపీ టీడీపీ ఛీఫ్ కూడా అయిన పల్లా శ్రీనివాస్ మద్దతు ప్రకటించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు ముడిసరుకు దొరికేలా చేయడంతో పాటు ప్రైవేటీకరణను అడ్డుకునేలా కేంద్రంపై ఒత్తిడి పెంచాలని టీడీపీ నేతల్ని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ శ్రీభరత్, పల్లా శ్రీనివాస్ కార్మికుల్ని కలిసి తమ ప్రయత్నాలను వివరించారు. కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని ఎంపీ భరత్ వారికి తెలిపారు. అలాగే పల్లా శ్రీనివాస్ సమస్య పరిష్కారం కాకపోతే రాజీనామా చేసి టెంట్లో కూర్చోవడానికైనా సిద్ధమన్నారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర క్యాబినెట్ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని కార్మికులు వారిని డిమాండ్ చేశారు. అఖిలపక్ష సమావేశాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని వారికి సూచించారు. ఎన్నికలకు ముందు స్టీల్ ప్లాంట్ ను కాపాడుతామన్న హామీని చంద్రబాబు నిలబెట్టుకోవాలని కార్మికులు కోరారు.

## మంత్రి సత్య కుమార్

అభియాన్ 2024 స్టాల్ నీ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై సత్యకుమార్ మరియు అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి,బీజేపీ జిల్లా అధ్యక్షులు బొమ్ముల దత్తు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు రేలంగి శ్రీదేవి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆడబాల రామకృష్ణ ,బిజే వైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేతిరెడ్డి ఆదిత్య, బి జె వై ఎం రాష్ట్ర కార్యదర్శి కె మనోజ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఖండవల్లి సాయి,కె ఆంజనేయ ప్రసాద్, బి జె వై ఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మార్గాన్ని సతీష్, ప్రేమ్, ఎస్కే షజిత్ ,సుంకర బాలు, మజ్జి శివ తదితరులు పాల్గొన్నారు.


## కుప్పిగంతులు కాదు.. కూచిపూడి




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**


వినాయక చవితి సందర్భంగా చాలా చోట్ల రకరకాలుగా కార్యక్ర మాలు నిర్వహించడం జరుగు తుంది. ఆ కార్యక్రమాల్లో భాగంగా డీజేలు అశ్లీల డాన్సులతో సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్న తరుణంలో శివ సాయి కూచిపూడి కళాక్షేత్రం వారి సహకారంతో శ్రీ బాలగణపతి సేవా సమితి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ కాలనీ మల్లయ్య పేట,రాజమహేంద్రవరంలో సాంప్రదాయ డాన్స్ అయిన కూచిపూడి నృత్యాలతో జనులను కనువిందు చేశారు.దీనికి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమం అనంతరం గురువు టి. సాయి మాధవిని గజమాల మరియు దుస్సాల్వతో శ్రీ బాలగణపతి సేవా సమితి వారు సత్కరించారు. కూచిపూడి నృత్యాలతో అలరించిన చిన్నారులకు జ్ఞాపిక మరియు పెన్ను పుస్తకాలను బహుకరించారు.































































VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com